# కర్నూలు | నంద్యాల వార్త

2 సెప్టెంబర్ 2025 మంగళవారం పేజీలు 4


## కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలు.. సూపర్ హిట్

**: మంత్రి టి.జి. భరత్**

**కర్నూలు, హాస్పిటల్ సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**
కూటమి ప్రభుత్వం కు ప్రజల సుఖ సంతోషాలు ముఖ్యమని అందుకే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ అన్న ప్రశంస తెచ్చుకున్నదని వాణిజ్యం, పరిశ్రమలు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ సందర్భంగా పేర్కొన్నారు. సోమవారం ఉదయం కొత్తపేటలోని క్లస్టర్ 12 మంగలి వీధిలో మంత్రి టి. జి. భరత్ 15 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు విచారించి పెన్షన్ల పంపిణీ చేశారు. మంత్రి ప్రస్తుత ప్రభుత్వం ఏ విధంగాపని చేస్తున్నది అన్న విషయాలు వారిని ప్రశ్నించగా వారు మేము ఈ ప్రభుత్వంలో చాలా సంతోషంగా ఉన్నామన్న విషయం తెలియజేశారు. ఈ కూటమి ప్రభుత్వం ఒకటో తారీకు సెలవు దినమైనప్పుడు పెన్షన్ ను ఒక రోజు ముందుగానే అందజేస్తుందని, అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వెయ్యి రూపాయల మొత్తాన్ని ఒకటేసారి పెంచి 4000 ఇస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అన్నిటిని అమలు చేసి సూపర్ హిట్ అన్న ప్రశంస తెచ్చుకుందని తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ మాట్లాడుతూ...ప్రజలు మంత్రిగారి దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ ,డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## రూ.103.88 కోట్ల పెన్షన్లు పంపిణీ

**: పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్**

**కర్నూలు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త :**
ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద సెప్టెంబర్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 39 వేల 256 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.103.88 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా స్థానిక ఖండేరి వీధిలో జయ లక్ష్మన్న, రోహిణి కుమార్, జయరాం రెడ్డి, రంగస్వామి, చంద్రశేఖర్, శ్రీలతలకు వృద్ధాప్య పెన్షన్, కాంతా మణి కి ఒంటరి మహిళ పెన్షన్, అబ్దుల్ అజీద్, షఫీ ఉల్లా, సౌమ్య లకు వికలాంగుల పెన్షన్, సైక్ ఆలిమా, లక్ష్మీకాంతమ్మ లకు వితంతువు పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ జిల్లా కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ ప్రతినెల సరైన సమయానికి వచ్చి అందిస్తున్నారా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు... అదే విధంగా వారు నివాసం ఉంటున్న ఇళ్ళు సొంతమా లేదా అద్దెకు ఉంటున్నారా అని అడిగి తెలుసుకొని అద్దె ఇళ్లు అయినట్లయితే ఇంటి పట్టా కోసం దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు..తనకు అంగవైకల్యం ఉందని, పెన్షన్ శాంక్షన్ చేయించాలని ఒక మహిళ కలెక్టర్ దృష్టికి తీసుకొని, ఆమె దరఖాస్తు తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి, కర్నూలు అర్బన్ తహసిల్దార్ రవి, తదితరులు పాల్గొన్నారు.



## వామ్మో.. దోమ..!

- జిల్లాలో దోమల స్వైర విహారం..
- కుడితే ఆరోగ్యం గుల్ల.. వ్యాధుల బారిన పడితే లక్షల్లో ఖర్చు..
- మొక్కుబడిగా అధికారుల నివారణ చర్యలు..
- ఇబ్బందులు పడుతున్న రోగులు..





వర్షాల ప్రభావంతో జిల్లాకు దోమల గండం పట్టుకుంది.. దోమలు స్వైరవిహారం చేస్తూ జనాల్ని ముప్పతిప్పలు పెడుతున్నాయి.. దోమకాటుతో చాలా మంది డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధుల బారిన పడుతున్నారు.. సాయంత్రం ఆరు దాటిందంటే చాలు ఇంట్లో ఆల్అవుట్, గుడ్‌నైట్, దోమల చక్రాలు, అగరుబత్తీలు వెలించనిదే కంటి మీద కునుకు ఉండటం లేదు.. దోమల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు నామమాత్రపు చర్యలతో సరిపెట్టుకుంటున్నారు..జిల్లాలోనిపలు చోట్ల, గ్రామాల్లో దోమల బెడద భయంకరంగా ఉంది.. ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్యం లోపించింది.. ఫాగింగ్, ఆయిల్ బాల్స్,బ్లీచింగ్, ఫినాయిల్ తదితర రసాయనాలు అమావాస్య, పౌర్ణమికి పై చేస్తున్నన్నారు.. లార్వా దశలోనే దోమలను నియంత్రించాల్సిన అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదు..

**కోసిగి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త**

**ప్రజలకు ఆర్థిక భారం:**
జిలా ్ల వ్యాప్తంగా లక్షల్లో గృహాలు ఉన్నాయి..ఇందులో కుటుంబాలు దోమల నివారణకు ప్రతి రోజు మస్కిటోల్స్, గుడ్‌నైట్, ఆల్అవుట్,మస్కిటో బ్యాట్లు వినియోగిస్తున్నారు.. వీటి కోసం భారీగానే ఖర్చులు చేస్తునా ్నరు.. ఇందులో భాగంగా అగరు బత్తీ ప్యాకెట్ల కోసంప్రతి నెల సుమారు 5 నుంచి 6 లక్షలు, ఆల్అవుట్ కోసం మరో ఆరు లక్షలు, జెట్ బిళ్లల కోసం 5 లక్షలు సరాసరిగా ఖర్చు చేస్తున్నారు. ఇక ఆర్థిక పరిస్థితి బాగోలేని వేల కుటుంబాలు దోమలతో సహ జీవనం చేస్తున్నారు.. కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో ఎక్కువగా ఎనాఫిలస్, క్యూలెక్సు సంతతి దోమలు అధికంగా ఉన ్నట్లు తెలుస్తోంది..

**స్పెషల్ డ్రైవ్ జాడే లేదు:**
దోమల నివారణకు జిల్లాలో ఎక్కడా చర్యలు తీసుకుంటున్న ఆనవాళ్లే కనిపించడం లేదు..గతంలో వారానికి ఒకరోజు స్పెషల్ డ్రైవ్‌పేరిట దోమల ప్రభావిత ప్రాంతాల్లో, కాలనీలల్లో, పరిసరాలు పరిశుభ్రంగా చేయడంతో పాటు, నిల్ల ఉన్న పాత టైర్లు, కొబ్బరిబోండాలు, దోమల ఉత్పత్తికి కారణమయ్యే స్థలాలను గుర్తించి శుభ్రం చేసేవారు.. ప్రస్తుతం అది మొక్కుబడిగా మాత్రమే సాగుతోంది.దోమల నివారణకు వినియోగించేందుకు ప్రభుత్వ ధనాన్ని వెచ్చించి తీసుకొచ్చిన ఫ్యాగింగ్ యంత్రాలు, బ్లీచింగ్, హైడ్రో క్లోరైడ్‌ద్రావణం కంటికి కనిపించే అవకాశం లేకుండా పోయాయి.. పారిశుద్ధ్యం కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నా ప్రజలకుదోమల బెడద తప్పడం లేదు..

## విచారించి న్యాయం చేస్తాం

**: ఎస్పీ విక్రాంత్ పాటిల్**
**: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 90 ఫిర్యాదులు.**



**కర్నూలు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త :**
కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 90 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీ హుస్సేన్ పీరా , సీఐ లు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే నా మొదటి ప్రాధాన్యత

**– అర్హులైన అందరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం : ఎమ్మెల్యే కోట్ల**



**బేతంచెర్ల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్తః**
నియోజకవర్గంలో అభివృద్ధితో పాటు ప్రజా సమస్యలుపరిష్కరించడానికే నా మొదటి ప్రాధాన్యత ఉంటుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని బైటీపేట నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణి కార్యక్రమంతో పాటు సుడిగాలి పర్యటన చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే బైటీపేటలోని స్మశానవాటిక విషయాన్ని త్వరితగతిన పరిష్కరించేవిధంగా చర్యలు చేపట్టాలని అదికారులను అదేశించారు. ఎన్టీఆర్ భరోసా వృద్దులకు, దివ్యాంగులకు వితంతువులుకు ఎంతో అండగా ఉండడంతో పాటు మానవసంబంధాలకు ప్రతీకగా నిలుస్తుందని ఎమె ్మల్యే అన్నారు. అనంతరం మండల పరిధిలోని గోర్‌మాన్ కొండ వద్ద గల మహాత్మజ్యోతిరావు పూలే బీసీ బాలురగురుకుల పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు. ఈసందర ్భంగా పాఠశాల భవనం పైకప్పు పెచ్చులూడిపడడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యత లోపం వల్లే పెచ్చులూడిపడ్డాయని గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. అలాగే పాఠశాలలో ఉన్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వెంటనేమరమ్మత్తులు చేపట్టాలని అదేశించడం జరిగింది. అనంతరం మండల పరిధిలోని ముద్దవరం గ్రామ సచివాలయం వద్ద ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు పెన్షన్లు పంపిణి చేశారు. అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలాగున చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి ప్రజా సమస్యలైనా పరిష్కరించేందుకు తాను ముందుంటానని భరోసా ఇచ్చారు. అనంతరం ఇటీవల ప్రమాదంలో గాయపడిన టిడిపి కార్యకర్త సయ్యద్‌ను బేతంచెర్లలోని ఆయన ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే పరామరి ్శంచారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అయా కార్యక్రమాల్లో అధికారులు, టిడిపి నాయకులు యల్ల నాగయ్య, బుగ్గన ప్రసన్న లక్ష్మీ, భీమేశ్వర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, తహశీల్దార్ నాగమణి, కమిషనర్ హరిప్రసాద్,ఎంపీడిఓ ఫజుల్ రహిమాన్, అబ్బాపురం సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్, రవీ ంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో.. రెండు హత్యలు..!

**: వన్ టౌన్ లో పాత కక్షలతో హత్య**
**: సాయి వైభవ్ నగర్ లో వృద్ధురాలు దారుణ హత్య**
**: ప్రజల్లో భయాందోళనలు**




2లో

## కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది.

**: క్వింటం 1200 ప్రకారం ప్రభుత్వం కొనుగోలు ..**
**: ఈ క్వింటం 1200 ధర ఏమాత్రం సరిపోదంటూ మంత్రికి వివరించిన రైతులు ..**



**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ ఉల్లి రైతులకు భరోసా ఇచ్చారు కర్నూలు మార్కెట్ యార్డ్ లో ఉల్లి రైతులు తీసుకొచ్చిన దిగుబడులను పరిశీలించి వారితో మాట్లాడారు. ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు గ్రామస్తులు ఆంజనేయులు, ఎమ్మిగనూరు మండలం ఎర్రకోట గ్రామస్తులు చిన్న నరసన్న, గోనెగండ్ల మండలం ఆల్వాల్ గ్రామస్తులు రామాంజనేయులు మొదలగు రైతులతో వారు పండించిన ఉల్లిని పరిశీలించి వారితో వారి దిగుబడులు ఏ విధంగా వచ్చినది అడిగి తెలుసుకున్నారు వారు ఎంత ఖర్చు పెడితే ఎంత ఉల్లి దిగుబడి వచ్చినది వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల పంట నష్టం చాలా ఉన్నదని, దిగుబడి తగ్గిపోయినదని కావున మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇంకా సాయం చేయాలని రైతులు కోరారు. గత మూడు రోజులుగా రైతులు తమ ఉల్లి పంటను కర్నూలు మార్కెట్ యార్డుకు తీసుకురావడం, వారు పడుతున్న ఇబ్బందులను గమనించడం జరిగిందని వెంటనే అధికారులతో మాట్లాడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ విషయం తీసుకుని వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు అండగా నిలబడాలని నిశ్చయించినదని తెలిపారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని క్వింటాలుకు 1200 రూపాయలు చొప్పున మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఆదేశించిదని ఈరోజు నుండి కొనుగోలు ప్రారంభించినట్లు మంత్రి తెలియజేశారు. రైతులు తమ ఆధార్ కార్డును, బ్యాంక్ అకౌంట్ నంబరు, ఈ పాస్ రిసిప్ట్ మొదలగునవి అధికారులకు ఇచ్చినట్లు అయితే ఒక వారం లోపల మీ ఉల్లి డబ్బులు మీ బ్యాంక్ అకౌంట్ లో జమ చేయబడుతాయని కావున రైతులు సహకరించాలని మంత్రి కోరారు. .. ఈశ్వర్ అనే రైతు వచ్చే సంవత్సరము ఉల్లి పంటను పండించమంటారా లేదా అని మంత్రిని అడిగారు. పెట్టుబడి ఎక్కువగా ఉండి ఉత్పత్తి తక్కువగా వస్తుందని అలాగే ఇక్కడ మార్కెట్ ధర కూడా ఏమాత్రం సరిపోదని 2000 చేసినా కూడా తమకు అంతో ఇంతో ఆదాయం వస్తదే తప్ప 1200 క్వింటంకి ధర ఇచ్చినా కూడా అది ఏ మాత్రం సరిపోదని తెలిపారు. రైతు అడిగిన ప్రశ్నకు అధికారులతో మాట్లాడి తెలుపుతామని మంత్రి టీజీ భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో కడప జేడీ మార్కెటింగ్ రామాంజనేయులు, డిప్యూటీ డైరెక్టర్ లావణ్య,కర్నూలు మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోల్కొండ హజ్మత్ బీ, వైస్ చైర్మన్ శేషగిరి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు మార్కెట్ యార్డ్ సిబ్బంది మరియు కార్పొరేటర్ పరమేష్ పాల్గొన్నారు.

## పోస్ట్‌బాక్స్‌కు.. శాశ్వత తాళం..!

- తపాల పెట్టెకు ఇక సెలవు..
- 185 ఏళ్ల చరిత్ర కలిగిన పోస్ట్‌బాక్స్ నిలిపివేత..
- ఒక యుగానికి ముగింపు..ఈ తొలగింపు..

భారత తపాల శాఖ కీలక నిర్ణయం తీసుకుంది.. 185 ఏళ్ల చరిత్ర కలిగిన పోస్టుబాక్సులను సెప్టెంబరు 1 నుండి నిలిపివేసి శాశ్వత తాళం వేసింది..పూర్వ కాలం నుండి మన గ్రామంలో ఒక మూలనా లేక చెట్టు నీడన గర్వంగా నిలిచిన ఎర్రటి పోస్టుబాక్సు ఎన్నో లేఖలు, జాబులు, ప్రేమగీతాలు,శుభవార్తలు, కన్నీటి వార్తలను మోసిన ఈ పోస్టుబాక్సు ఇక కనిపించదు. సెప్టెంబరు 1వ తేది నుండి తపాలా శాఖ ఈ పోస్టు బాక్సులను తొలగించింది..ఒకప్పుడు లేఖ రాసి, స్టాంప్ అంటించి, ఆ ఎర్రటి పెట్టెలో వేసిన తరువాత జవాబు కోసం ఎదురు చేసే రోజులు ..కానీ ఇప్పుడు అవి కేవలం జ్ఞాపకాలుగానే మిగిలిపోతున్నాయి.. గ్రామాల్లో రవాణా సౌకర్యం లేని సమయంలో ఎక్కడైన సైకిల్ బెల్ మోగగానే పోస్ట్‌మెన్ వచ్చాడనిసంబరం పడేవారం..కానీ ఆ పోస్ట్‌మెన్ సైకిల్ మోగిస్తూ, ఉత్తరాల సువాసనతో ఇంటి వద్దకు రావడం..ఆ క్షణాలు ఇక లేవు..

**కోసిగి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :**

**తపాలపెట్టె..తేనేతుట్టె:**
గ్రామాలో ్ల తపాలపెట్టె తేనేతుట్టెలా ఉండేది.. ఎందుకంటే ఎవరైన కొత్తగా మన గ్రామానికి వచ్చి ఎవరిదైన అడ్రస్ అడిగితే పోస్టుబాక్సు పక్కన ఉన్న వీది అని చెప్పేవాళు..తపాల బాక్సు కింద నల్ల టోపిలా ఉన్న కవర్.. అప్పట్లో ఒక కాలం లేఖ రాసే ఆనందం, ఆత్రుత, ఎదురుచూపులు.. ఇప్పుడు ఎవరికి తెలిసి ఉంటాయి.. ఇప్పటి పిల్లలకు లేఖ అంటే ఓ పోస్టుబాక్సు తమ పాఠాల్లో చదివే పదం మాత్రమే..పోస్టుకార్డులు, ఇన్‌ల్యాండ్ లెటర్లు, చరిత్రలో మిగిలి పోయాయి.. ఇప్పుడు పోస్టుబాక్సు కూడా చరిత్రలో జ్ఞాపకాల మధ్యలో నిలిచిపోతోంది..

**ప్రజల హృదయ స్పందన పోస్టుబాక్సు:**
గ్రామాలో ్ల తపాలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎర్రటి బాక్సుకు లేఖ వేసిన తరువాత రెండు రోజుల పాటు జవాబు కోసం ఎదురు చూసాం..ఇప్పుడు అది చరిత్ర అవుతుందంటే హృదయం భారమవుతోందని వయసు మళి ్లన పెద్దలు స్మరించుకుంటున్నారు..

**తపాలశాఖలో ఎర్రటి బాక్సు ఎందుకు తొలగింపు:**
సోషల్ మీడియా, ఈ–మెయిల్, మొబైల్ యుగం తపాల వ్యవస్థను మార్చేసింది.. ముఖ్యంగా ఒకరికి మరోకరు లేఖలు రాయడం తగ్గిపోయింది..దీంతో వినియోగం లేని పోస్టుబాక్సును తొలగించాలనే నిర్ణయం జాతీయ తపాల శాఖ తీసుకుంది..





**పోస్ట్‌బాక్స్(తపాలపెట్టె) చరిత్ర:**
భారత దేవంలో తొలి సిపాయిల తిరుగుబాటు 1854 సంవత్సరంలో అప్పటి జాతీయ పోరాటం తెలుసుకునేందుకు ఈ పోస్ట్‌బాక్సును తొలిసారిగా1857లో ఏర్పాటు చేసారు..అప్పటి నుండి భారతీయులకు ఎనలేని సేవలను అందించింది.. ఈ నేపథ్యంలో ఈ పోస్టుబాక్సుకు 1990లో బంగారురోజులు వచ్చాయి.. అయితే ఇక 2000 సంవత్సరం తరువాత దేశంలో మొబైల్, ఈ–మెయిల్ విస్తరణ జరిగింది.. వీటిని తటు ్టకుని కూడాతపాలపెట్టె కొనసాగింది.. అయితే ప్రజలు తపాలపెట్టె ్టను విడిచి మొబైల్ మోజులో పడ్డారు.. దీంతో తపాలపెట్టెపై ఎవరు కూడా శ్రద్ధ చూపలేదు..దీంతో అనతి కాలంలోనే ఈ ఎర్రటి పెట్టెకు ఆదరణ కరువైంది.. ఇక 2025లో పూర్తిగా దీనిని ఎత్తివేయాలని పోస్టుబాక్సుకు వీడ్కోలుపలికారు.. దీంతో సెప్టెంబరు 1వ తేది నుండి ఈ ఎర్రటి పెట్టె ఎక్కడ కూడా కనిపించకుండ పోయింది..ఇక ఈ రోజులు మళ్లీరావు..

## అర్జీలను గడువు లోపు పరిష్కరించండి

**: పిజిఆర్ఎస్ ఫిర్యాదులపై సమీక్షా : జిల్లా కలెక్టర్**

**కర్నూలు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త :**
ప్రజల సమస్యలను సీరియస్ గా తీసుకోవాలని, వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపు నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. ప్రజల సంతృప్త స్థాయిలు పెరిగేలా అర్జీల పరిష్కారం ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీలను పరిష్కరించే సమయంలో అర్జీదారునితో వ్యక్తిగతంగా మాట్లాడితే నాణ్యతగా పరిష్కారం ఉంటుందని సూచించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.... పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీల నాణ్యతను ఆడిట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 12, పత్తికొండ ఆర్డీఓ వద్ద 6, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి, హౌసింగ్ పీడీ, డి ఆర్ డి ఏ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డి కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భారతదేశంలో గొప్ప సిఎం చంద్రబాబు నాయుడు

**- నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి**



**పగిడ్యాల, సెప్టంబరు 1, ప్రభాతవార్త :** భారతదేశంలో గొప్ప సిఎం చంద్రబాబు అనీ నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. సోమవారం నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో ఆర్ఓ వాటర్ ప్లాంటు ప్రారంభములో భాగంగా వృద్దులకు వితంతువులకు వికలాంగులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమము,పాఠశాలను సందరి ంచిన అంనతరం మండలంలోని లక్ష్మాపురంలో పెన్షన్లను ఎంపి డాక్టర్ బైరెడ్డి చేతులమీదుగా అధికారులు పంపిణీ చేయించారు. గ్రామ సర్పంచ్ సిరిగిరి సుజాత, సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపి బైరెడ్డి శబరికి దుశ్శాలువాతో పూలమాలువేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు దేశంలోనే దూరదృష్టి కలరానీ,, అభివృద్ధి - సంక్షేమానికి పెద్ద పీట వేసిన ఘనత సిఎం దక్కుతుందన్నారు. 1995 సిఎంగా ప్రమాణ స్వీకారం 30 ఏళ్లక్రితం చేశారనీ, ఎన్నో ఒడిదుకులు వచ్చినా అభివృద్ధి - సంక్షేమం మాత్రం విడనాడలేదన్నారు. దేశవ్యాప్తంగా అభివృద్ధి - సంక్షేమం అంటేనే సిఎం చంద్రబాబు టాప్ త్రీలో ఉన్నారన్నారు. హైదరాబాదు ఎలా అభివృద్ధి చేశారు ఇప్పటికి హైదరాబాదు గురించి సిఎం మాట్లాడుతున్నారనీ, సిఎం చంద్రబాబు కన్నా గొప్ప సిఎం దేశంలోనే లేరనీ చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. సాగునీరు గానీ మహిళల సమస్యలు గానీ మహిళలకు ఉచితంగా సిలీండర్లు ఉచితంగా ఇస్తున్నారనీ, ఉచితంగా మహిళలు బస్సులో ప్రయాణం, పేదనిక నిర్మూలన కోసం అహర్నిసలు సిఎం చేస్తున్నారనీ, మంత్రి లోకేష్ కూడా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. గతంలో ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయి గానీ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. ఎక్కడైనా అభివృద్ధి జరిగిందంటే ప్రజలు చెప్పేది టిడిపి ప్రభుత్వం వేసిన రోడ్లు, పాఠశాల నిర్మాణం చేపట్టింది టిడిపి అని అంటున్నారు తప్పా వేరే పేరే ఎత్తేదిలేదనీ ముఖ్యంగా నందికొట్కూరు నియోజకవర్గం అన్నారు. అభివృద్ధిఅంటే



- సంక్షేమం అంటే మనం సిఎం చంద్రబాబు నాయుడు గురించి నేర్చుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా ఉదాహరణ అనీ, ఈలాంటి సిఎం మనకు దొరకడం మనం చేసుకున్న అదృష్టమనీ తాను చెప్పగలుగుతున్నానన్నారు. ప్రజలు గమనించి ఇంకా 30 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ రావాలనీ సిఎం చంద్రబాబుకు ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిగిరి సుజాత, సురేష్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసిలు నాగేశ్వరరావు, బిచ్చన్న, బిసి నాయకులు కర్ణం జయరాఘవనాయుడు, పల్లె రఘురామిరెడ్డి, మాజీ పగిడ్యాల సింగిల్ విండో అధ్యక్షులు కట్టుబడి శ్రీనివాసులు నాయుడు, టిడిపి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా నందికొట్కరు రూరల్ సిఐ టి. సుబ్రమణ్యం, జూపాడు బంగ్లా ఎస్ఐ మల్లికార్జున సిబ్బంది బందో బస్తు నిర్వహించారు.

## నగరంలో రెండు హత్యలు

(మొదటి పేజీ తరువాయి ) **: కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 01, ప్రభాత వార్త :** కర్నూల్ నగరంలో రెండు దారుణ హత్యలు జరిగాయి. ఒకేరోజు రెండు చోట్ల దారుణమైన హత్యలు జరగడంతో నగర ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఒకచోట 70 ఏళ్ల వృద్ధురాలిని దుర్మార్గంగా హత్య చేశారు. మరోచోట వివాదాల కారణంగా నడిరోడ్డులో వ్యక్తిని నరికి చంపారు. ఈ రెండు హత్యలతో కర్నూలు నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలాలకు చేరుకున్నారు. జిల్లా కేంద్రంలో ఒకేసారి రెండు చోట్ల హత్యలు కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. శాంతిభద్రతల విషయం ప్రశ్నార్థకంగా కనపడుతుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. వృద్ధురాలు దారుణ హత్య .... కర్నూలు నగరంలోని సాయి వైభవ్ నగర్‌లో సోమవారం మధ్యాహ్నం దారుణ ఘటన చోటుచేసుకుంది. పట్టపగలే కాటసాని శివలీల (70) ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మధ్యాహ్నం 12 నుంచి 1 గంటల మధ్య వృద్ధురాలిపై దుండగులు దాడి చేశారు. తలపై బలంగా కొట్టి, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు, చేతిలో ఉన్న బంగారు గాజులు దోచుకెళ్లారు. ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. వారం రోజుల క్రితం ఇంట్లో పని చేసే పనిమనిషి పని మానేయడంతో, ఈ కోణంపై కూడా కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై కర్నూల్ మూడవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.కూతురు ఉమామహేశ్వరి తెలిపిన వివరాల ప్రకార రోజుల్లాగే కాలేజీకి వెళ్ళాను. మధ్యాహ్నం 12 గంటల సమయంలో పనిమనిషి ఫోన్ చేసి కొత్త పనిమనిషి వచ్చిందా అని అడిగింది. తర్వాత గంటన్నరకి నా భర్త ఫోన్ చేసి అమ్మగారు హత్యకు గురయ్యారని చెప్పాడు" అని తెలిపారు. పోలీసుల సహాయంతో బాధితురాలిని కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. దొంగతనమే కారణమా లేక వేరే కోణం ఉందా అన్న దానిపై పోలీసులు అన్ని విధాలుగా దర్యాప్తు చేస్తున్నారు. పట్టపగలే హత్య చేయడం పట్ల ఒకసారి ఉలిక్కిపడ్డారు. కుటుంబ సభ్యుల శోకసంద్రంలో మునిగారు. శివలీలకు ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు. కూతురు ఒక ప్రైవేట్ విద్యాసంస్థలో పనిచేస్తున్నరు. కుమారుడు యూఎస్ఏ లో ఉన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.స్వర్ణకారుడు హత్య.... కర్నూలు నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాధాకృష్ణ థియేటర్ సమీప ప్రాంతంలో బంగారు వ్యాపారి ఈజర్ అహ్మద్ సోమవారం సాయంత్రం దారుణ హత్యకు గురయ్యారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించిన మేరకు మసీదులో నమాజ్ పూర్తి చేసుకుని వస్తున్న నేపథ్యంలో గుర్తుతెలియ దుండగులు కత్తులతో దాడి చేశారు. దాడిని అడ్డుకునేందుకు అహ్మద్ చేయి అడ్డుపెట్టాడు దీంతో అతని చేయి కింద పడింది వెంటనే అతని మెడపైన ఇతర భాగాల పైన దాడి చేసి దారుణంగా నరికారు. స్థానికులు కల్పించుకొని అక్కడికి చేరే సరికి దుండగులు పరారయ్యారు. హుటాహుటిన అతడిని హాస్పిటల్కి తరలించారు అప్పటికే మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. నగరంలో రెండు చోట్ల ఒకేరోజు హత్యలు జరగడం ఇదే ప్రథమం. దీంతో పోలీసులు తీవ్రంగా అప్రమత్తమై హుటాహుటిన సంఘటనా స్థలాలను పరిశీలించి... నిందితుల కోసం గాలిస్తున్నారు. కాగా స్థానికులు తీవ్రభయాందోళనలతో ఉన్నారు ఇంకా ఎక్కడ ఏం జరుగుతుందో అనే ఆందోళన స్థానికుల్లో కనిపిస్తుంది.

## 2025లో బాధ్యతాయుతమైన ఫెర్టిలిటీ క్లినిక్ను ప్రత్యేకం చేసేది ఏమిటి?

**: డాక్టర్ ఆర్. సుశ్రుత, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్, కర్నూలు**

**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**



సంతానోత్పత్తి చికిత్సలో హక్కులు ఎందుకు ముఖ్యమైనవి?సంతానోత్పత్తి సంరక్షణలో రోగుల హక్కులు పునాది స్తంభాలు ఇవి లేకుంటే జంటలు దోపిడీకి గురయ్యే ప్రమాదం ఉంటుంది. ఈ హక్కులు అంటే వైద్య విధానాలలో భద్రత, వైద్య రికార్డులలో గోప్యత, మరియు ప్రతి సమాచార మార్పిడిలో నిజాయితీ, ఇవి గౌరవించబడినప్పుడు, రోగులు తమ ప్రయాణం శాస్త్రం ఆధారిత జ్ఞానం మరియు మానవీయ గౌరవం కలయికతో నడిపించబడుతుందనే భరోసాను పొందుతారు.. నిబంధనలు ఎలాంటి పాత్ర పోషిస్తాయి?భారతదేశంలో ఏ ఆర్ టి చట్టం మరియు సరోగసీ రెగ్యులేషన్ చట్టం సంతానోత్పత్తి సంరక్షణలో బాధ్యతాయుతమైన ఆచరణకు మరియు ఏకరీతికి మార్గం సుగమం చేశాయి. ఎవరు ఈ రంగంలో ప్రాక్టీస్ చేయగలరో ల్యాబ్లు ఎలాంటి ప్రామాణిక విధానాలను పాటించాలో ఈ చట్టాలు స్పష్టంగా నిర్దేశిస్తాయి. కఠినమైన అమలు ద్వారా, క్లినిక్లు గ్రే ఏరియాలలో పనిచేయకుండా అడ్డుకోవడం జరుగుతుంది.. క్లినిక్ కంప్లైంట్ చేస్తుందో లేదో నాకు ఎలా తెలుస్తుంది?చట్టం ప్రకారం ప్రతి క్లినిక్లో ఏ ఆర్ టి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ తప్పనిసరిగా ప్రదర్శించబడాలి, కాబట్టి, రోగులు మొదటగా ఆ సర్టిఫికేట్ను చూడమని అడగాలి. ఒక క్లినిక్ దానిని చూపించలేకపోతే, వారికి చికిత్స చేయడానికి చట్టబద్ధమైన అనుమతి లేదు. ఈ సర్టిఫికేట్ ద్వారా ఆ క్లినిక్ ఆడిట్ చేయబడిందని, జవాబుదారీగా ఉందని, కఠినమైన రిపోర్టింగ్ ప్రమాణాలను పాటిస్తోందని నిర్ధారణ అవుతుంది.ఇటీవల వెలుగులోకి వచ్చిన ఐవీఎఫ్ మిక్స్ అప్ మోసాలను దృష్టిలో పెట్టుకొని, క్లినిక్లు మరియు రోగులు పొరపాట్లను ఎలానివారించవచ్చు?నివారణ అనేది సాంకేతికత మరియు జవాబుదారీతనం నుండి ప్రారంభమవుతుంది, క్లినిక్లు ఆర్ ఐ విట్నెస్ వంటి ఎలక్ట్రానిక్ ట్రాకింగ్ సిస్టమ్లను ఉపయోగించాలి. ఇవి ప్రతి నమూనాను ఇ మూనాను ఖచ్చితంగా గుర్తించి ధృవీకరిస్తాయి. తద్వారా మిక్స్ అప్కు అవకాశం లేకుండా చేస్తాయి. రోగులు కూడా బయాలజికల్ లింక్ను నిర్ధారించుకునేందుకు జన్యు పరీక్షను ఎంచుకోవచ్చు ఈ రెండు భద్రతా చర్యలు కలిపి పొరపాట్లు దుర్వినియోగాలను దాదాపు అసాధ్యంగా మారుస్తాయి.సంతాన ఉత్పత్తి చికిత్సలో కౌన్సెలింగ్ ఏ పాత్ర పోషిస్తుంది? సంతానోత్పత్తి సంరక్షణ కేవలం వైద్యపర్య వైద్యపరమైనదే కాదు, లోతుగా భావోద్వేగపరమైనది కూడా, బాధ్యతాయుతమైన క్లినిక్, రోగులు ఒంటరిగా ఫీల్ అవకుండా మానసిక కౌన్సెలింగ్ మరియు సహాయక గ్రూప్లను అందిస్తుంది. కౌన్సెలింగ్ జంటలకు ఒత్తిడిని ఎదుర్కోవడంలో సమాచార ఆధారిత నిర్ణయాలు తీసుకోవడంలో మరియు చికిత్స సమయంలో స్థిరత్వాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది, భావోద్వేగ అవసరాలు తీరినప్పుడువైద్య ప్రక్రియ తక్కువగా భారంగా అనిపిస్తుంది. ల్యాబ్లో ఏ రక్షణలు ఉండాలి?ప్రయోగశాల ఐవిఎఫ్ గుండి, అండాలు, వీర్యకణాలు మరియు పిండాలకు నియంత్రిత గాలి నాణ్యత, అదునాతన ఇంక్యుబేటర్లు మరియు ఎలక్ట్రానిక్ విటెనెస్ వంటి దోష నివారణ వ్యవస్థలు అవసరం, ఒక చిన్న లోపం కూడా రోగులకు చాలా ఖర్చు అవుతుంది, కాబట్టి కఠినమైన ఎస్ ఓ పి లను తప్పక పాటించాలి. ఖర్చులను ఎలా నిర్వహించాలి?చికిత్స ప్రారంభానికి ముందే రోగులు సంపూర్ణ ఆర్థిక వివరాలను తెలుసుకోవాలి విధానాలు, మందులు, ఐచ్ఛిక అనుబంధాలన్నీ సహా, మధ్యలో ధరలు మారితే లేదా దాచిన ఖర్చులు బయటపడితే, అది పారదర్శకత కాదని, స్పష్టమైన దోపిడీ అని అర్థం.. డోనర్ కార్యక్రమాలు లేదా సరోగసీ గురించి ఏమిటి?భారతదేశంలో డోనర్ మరియు సరోగసీ కార్యక్రమాలు ఇప్పుడు కఠినంగా నియంత్రించబడుతున్నాయి. అండాలు లేదా వీర్య దాతలు తప్పనిసరిగా సమగ్ర వైద్య మరియు జన్యు పరీక్షల ద్వారా వెళ్లాలి, ఏ ఆర్ టి చట్టం కింద క్లినిక్లు తప్పనిసరిగా రికార్డులను నిర్వహించాలి. సరోగసీ కేవలం వాణిజ్యేతర రూపంలో మాత్రమే అనుమతించబడుతుంది, అంటే ఇది కుటుంబ సభ్యుడికి లేదా ప్రియమైన వ్యక్తికి మద్దతుగా మాత్రమే చేయవచ్చు. ఆర్థిక లాభం కోసం కాదు, సరోగేట్లు నిర్దిష్ట వయస్సు మరియు ఆరోగ్య ప్రమాణాలను కూడా పాటించాలి. ఈ రక్షణలు దాతలు, సరోగేట్లు మరియు ఉద్దేశించిన తల్లిదండ్రులను సమానంగా రక్షిస్తాయి. ఈ ప్రయాణంలో రోగులు ఎలా శక్తివంతం అవుతారు? భాగస్వాములుగా పరిగణించబడటం ద్వారా బాధ్యతాయుతమైన క్లినిక్లు ప్రశ్నలు అడగటాన్ని ప్రోత్సహిస్తాయి, కౌన్సెలింగ్ అందిస్తాయి మరియు రోగి "కాదు" చెప్పే హక్కును గౌరవిస్తాయి. సమాచారం పొందిన రోగులు వారి స్వరం విలువ కలిగినప్పుడు ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటారు. బాధ్యతాయుతమైన క్లినిక్ను ఏది నిజంగా ప్రత్యేకంగా చేస్తుంది? ఇది కేవలం సాంకేతికత లేదా సౌకర్యాల విషయమే కాదు; ఇది ప్రతిరోజూ నైతికంగా పని చేయాలన్న ఉద్దేశానికి సంబంధించినది. బాధ్యతాయుతమైన క్లినిక్ నిబంధనలకు అతీతంగా ఉంటుంది. అది పారదర్శకతను ఎంచుకుంటుంది, లాభాని కంటే రోగి భద్రతను ముందుస్థానంలో ఉంచుతుంది, మరియు ప్రతి నిర్ణయంలో గౌరవానికి ప్రాముఖ్యతను ఇస్తుంది, 2025లో, నిజమైన బాధ్యత అంటే వైద్య నైపుణ్యాన్ని అచంచలమైన నైతికతతో కలిసి, రోగులు తమ సంరక్షణను విశ్వసించగలిగేలా చేయడం.

## గ్రామ సచివాలయ సిబ్బంది కొరత సమస్యను పరిష్కరించండి

**: ఎంపిడిఓ కు ఎస్ డి పి ఐ పార్టీ వినతి**



**హోళగుంద, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** గ్రామ సచివాలయ సిబ్బంది కొరత సమస్యను పరిష్కరించలని ఎంపిడిఓ కు ఎస్ డి పి ఐ పార్టీ వినతి అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం ఎస్ డి పి ఐ ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ హుళగుంద మండలంలోని సచివాలయ సిబ్బంది కొరత ప్రధాన సమస్యగా మారిందని హుళగుంద గ్రామంలో 4 సచివాలయలు ఉన్నప్పటికీ సచివాల సిబ్బంది మాత్రం 17 మంది మాత్రమే ఉన్నారాన్నారు. ఒక్క సచివాలయం కి 11 మంది చొప్పున నాలుగు సచావాలయానికి మొత్తం 44 మంది సిబ్బంది ఉండాలని గ్రామ ప్రజలు పనులు కోసం వస్తే సచివాలయ సిబ్బంది లేక తిరిగి వెళ్ళిపోతున్నారన్నారు సిబ్బంది కొరత వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. 3 వ సచివాలయంలో రెగ్యులర్ ఆధార్ సెంటర్ లోని కంప్యూటర్ మిషన్ చెడిపోయిందని ఇప్పటికి 30 రోజులు అయింది కానీ ఇంతవరకు మిషన్ రిపేర్ కాలేదు దానికి రెగ్యులర్గా సక్రమంగా సాగించడం లేదు రెగ్యులర్ ఆధార్ సెంటర్ గా కొనసాగించాలని లేకపోతే చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు వస్తున్నారన్నారు. చాలా సందర్భాలలో సచివాలయం డోర్లు ఓపెన్ చేసి ఉన్నప్పటికీ సిబ్బంది మాత్రం తమ తమ ఫీల్డ్ కి వెళ్ళిపోతున్నారని తమ పనుల కోసం వచ్చిన ప్రజలు ఎవరూ లేకపోవడంతో ప్రజలు చాలా ఆందోళనకు గురవుతున్నారు. ఎంపీపీ తనయుడు ఈస ఆలూరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్. రెహమాన్ కార్యదర్శి హాఫీజ్, కోశాధికారి అల్లా బకాశ్, కమిటీ సభ్యులు అస్లాం, రహమతుల్లా, పాల్గొన్నారు.

## కాపర్ వైర్‌ను దొంగలించిన దుండగులు...

**- గద్దెరాళ్ల స్టేజీ వద్ద ఘటన..**



**దేవనకొండ, సెప్టెంబర్01, ప్రభాతవార్త;** దేవనకొండ గ్రామ సమీపంలోని గద్దెరాళ్ల స్టేజి వద్ద మారెమ్మ దేవాలయానికి సంబంధించిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను గుర్తు తెలియని దుండగులు సోమవారం ధ్వంసం చేశారు. అందులోని కాపర్‌ను ఎత్తుకెళ్లారు. అలాగే ట్రాన్స్ ఫార్మర్‌కు సంబంధించిన వస్తువులను పొలాల్లో పారవేశారు. ట్రాన్స్ ఫార్మర్‌లో 25 నుంచి 30 కేజీల వరకు కాపర్ వైరును ఎత్తుకెళ్లినట్లు సమాచారం. గద్దెరాళ్ల స్టేజి నుంచి గ్రామం వరకు రోడ్డు వెంబడి విద్యుత్ బల్బులు వెలిగేందుకు ట్రాన్స్ ఫార్మర్‌ను విద్యుత్‌శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. దుండగులు ట్రాన్స్ ఫార్మర్‌ను ఎత్తకెళ్లడంతో విద్యుత్ బల్బులు వెలగని పరిస్థితి నెలకొంది.


## పెన్షన్ భద్రత కావాలి.. జీపీఎఫ్ కావాలి

**- ఆంధ్రప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య నాయకులు**




**ఆదోనిలీగల్, సెప్టెంబర్01, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ పాఠశాలలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంనకు వ్యతిరేకంగా, మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ ప్రావిడెంట్ ఫండ్ ఏరాపటు చేయాలని నల్లబ్యాడ్జీలు, నల్ల చొక్కాలు ధరించి విధులకు హాజరై విరామ సమయంలో మున్సిపల్ ఉపాధ్యాఉలు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ శాఖ అధ్యక్షులు అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జంగం బసవరాజులు మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం కింద పనిచేస్తూ ఇటీవల పదవీ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్ కంటే తక్కువగా పింఛన్ పొందుతున్నారని, రిటైర్‌మెంట్ అయిన ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు భరోసాను కల్పించాలంటే పాత పెన్షన్ విధానం మాత్రమే ఆమోదయోగ్యమైనదన్నారు. ప్రయివేట్ ఉద్యోగాలు చేసే వారికి కూడా ప్రావిడెంట్ ఎఫడ్ ఖాతాలు ఉన్నాయి కానీ ఇప్పటికే కొందరు మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలు లేకపోవడం దారుణమన్నారు. వెంటనే మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ ప్రావిడెంట్ ఫండ కాతాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్, ఇతర నాయకులు కోటన్న, చంద్రమౌళి, ప్రతాప్‌రెడ్డి, ఎల్లాగి, భాస్కర్, గురప్ప, రాముడు, గఫ్ఫార్, నాగేశ్వరనాయుడు, హేమలత, హర్షియా, సునంద, హర్ష, శిల్ప, శకుంతల, పద్మాభాయి, వీరేష్, సుకన్య, సుజాత, కళ్యాణి, రాహుల్ అమీన్, రసూల్‌బీ, ఇమ్రాన్, పార్థసారథి తదితర ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పెన్షన్లు



**చాగలమర్రి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** అర్హులైన వారి పెన్షన్లు తొలగించే ప్రసక్తే లేదని, ఈ విషయంలో వైకా నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్‌బాష తెలిపారు. గతనెల 19న చాగలమర్రి పట్టణంలోని అడ్డవాగు వద్ద నివాసముంటున్న వికలాంగుడు గులాంబాషకు పెన్షన్ రూ.6వేలు వస్తుండగా ఇటీవల రీ వెరిఫికేషన్‌లో వైకల్యశాతాన్ని తగ్గించి పెన్షన్‌కు అనర్హుడంటూ నోటీసులు ఇవ్వడంతో మానసిక క్షోభకు గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ విషయం విదితమే. అప్పుడు టిడిపి నాయకులు, అధికారులు పెన్షన్ వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ మేరకు పునరుద్దరించిన రూ.6వేల వికలాంగపెన్షన్ సోమవారం టిడిపి నాయకులు, మండల ప్రత్యేక అధికారి జగ్గయ్య, ఎంపిడిఓ రాజేంద్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెన్షన్‌దారుడు ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ, టిడిపి నాయకులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. టిడిపి నాయకులు కొలిమిహుస్సేన్‌వలి, మౌలాలి, జల్సాగౌస్, రఫీ, అక్బర్, బారిక్, చామల్, పాల్గొన్నారు.

## వికలాంగునకు పింఛన్ .. నాయకుని ఇంటిదగ్గర



**నందవరం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వికలాంగులకు, వృద్దులకు పెన్షన్ ఒకటవ తారీఖున ఇంటిదగ్గరకు అధికారులు వెళ్లి ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగానే సచివాలయ అధికారులు లబ్దిదారుల ఇంటి దగ్గర ఉదయం 6 గంటలకే పెన్షన్ ప్రతి గ్రామంలో ఇవ్వడం జరుగుతుంది. అందుకు విరుద్దంగా నందవరం మండలం పరిధిలోని చామలగూడూరు గ్రామం మాత్రం ఓ నాయకుడు తన మాటే శాసనంగా తమదైన శైలిలో వికలాంగులను, సచివాలయ అధికారులను ఇంటి వద్దకే రప్పించుకొని పెన్షన్ పంపిణి కార్యక్రమం ప్రతినెల అందిస్తా ఉన్నాడు. ఆ గ్రామానికి ఆయన పెన్షన్ పంపిణి కార్యక్రమానికి మాత్రమే హాజరవుతున్నట్లు ఆ గ్రామ ప్రజల వినికిడి. సుపరిపాలన అంటూ కూటమి ప్రభుత్వం గ్రామాలవైపు దూసుకెళ్లె ప్రయత్నంలో ఈనాయకుడు చేసే పనుల వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేవిధంగా ఉందని ప్రజలు గుసుగులాడుతున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి అలాంటి నాయకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**మండల పరిషత్ అధికారి వివరణః** ఆగ్రామంలో పెన్షన్‌పై అధికారం చలాయిస్తున్న నాయకులపై మండల పరిషత్ అధికారి పుల్లయ్యను వార్త ప్రతినిధి చరవాణి ద్వారా వివరణ కోరగా కూటమి ప్రభుత్వం ఇంటిదగ్గరకు పెన్షన్ కార్యక్రమం చేపడుతుందని ప్రభుత్వ అదేశాలకు విరుద్దంగా అందిస్తున్న ఆ గ్రామ అధికారుల, నాయకులపై ఉన్నతాధికారులకు తెలిపి చర్యలు తీసుకుంటామని తెలియపరిచారు.

## ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

**కొత్తపల్లె, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ః** ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను విస్మరిస్తు ప్రోటో కాల్ పాటించని అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని నందికుంట ఎంపిటిసి బాలరాజు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ నెల సామాజిక పెన్షన్ల పంపిణి కార్యక్రమానికి గ్రామ ఎంపిటిసి అయిన పిలువకుండా ఎటువంటి అర్హత లేని టిడిపి నాయకులతో పంపిణి చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రజాప్రతినిధులంటే వేల్ఫేర్ అసిస్టెంట్, పంచాయితీ కార్యదర్శులకు విలువలేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉండాలే గానీ గ్రామస్థాయి నాయకులకు ఏం పని ఉటుందని ప్రశ్నించారు. ప్రోటో కాల్ పాటించని అధికారులపై ఉన్నతాధికారులుచర్యలు తీసుకోవాలన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో సేవలు అందించిన నగర పంచాయితీ కమిషనర్‌కు ఘనసత్కారం



**బేతంచెర్ల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్తః** గణేష్ ఉత్సవాల సందర్భంగా పట్టణంలో గణేష్ మండపాలు నిర్వహించు కోవడంలోను నిమజ్జనోత్సవాల్లో నగర పంచాయితీ అందించిన సేవలను కొనియాడుతూ సోమవారం గణేష్ ఉత్సవ మండలి కేంద్ర కమిటీ ప్రతినిధులు, నగర పంచాయితీ కమిషనర్ హరి ప్రసాద్‌ను సిబ్బందిని ఘనంగా సత్కరించారు. గణేష్ ఉత్సవ మండలి ప్రతినిధులు స్థానిక నగర పంచాయితీ కార్యాలయంచేరుకొని దుష్‌శాలువలు, పూలమాలలతో కమిషనర్‌తో పాటు జూనియర్ అసిస్టెంట్‌లను పారిశుద్ధ్య కార్మికులను సత్కరించడం జరిగింది. నగర పంచాయితీ సేవలు ఎల్లవేళల ఇలానే కొనసాగాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో గణేష్ ఉత్సవ మండల కేంద్ర కమిటీ ప్రతినిధులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ నిధుల కోసం కృషి చేస్తా

**: ఎమ్మెల్సీ బిట్టి నాయుడు**



**ఆదోని రూరల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** యుద్ధ ప్రాతిపదికన బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ మరమ్మత్తుల కోసం నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ బిటి నాయుడు పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్సీ బీటీ నాయుడు, మున్సిపల్ చైర్ పర్సన్ సిహెచ్ లోకేశ్వరి, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, డీఈ లు వెంకట చలపతి, రామ్మూర్తిలతో కలిసి బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ ఆదోని ప్రజల దాహార్తిని తీర్చే ట్యాంకు శిథిలావస్థకు చేరడం చూస్తుంటే రాబోవు వేసవికాలంలో నీటి ఎద్దడి తలెత్తే అవకాశాలు ఉన్నందున త్వరతగతిన విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లి నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. మరమ్మత్తుల కోసం అధికారులు రూ. 70 నుండి రూ. 90 కోట్లు అవసరం ఉందని అధికారులు ప్రతిపాదనలు పెట్టడం జరిగిందని, బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ లో ఉన్న పరిస్థితి గురించి జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లి ట్యాంకు పరిశీలనకు పిలుస్తానని అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ఆదోనికి నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు శాయశక్తుల కృషిచేసి నిధులు తీసుకొచ్చి ట్యాంకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని అన్నారు. నాయకులు నాగరాజు స్వామి, కుమారస్వామి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ రోప్ స్కిప్పింగ్ పోటీలకు చిప్పగిరి విద్యార్థి ఎంపిక

**: రాష్ట్రస్థాయిలో గెలుపు పట్ల పలువురు హర్షం**



**చిప్పగిరి, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త :** ఆదివారం డోన్ పట్టణంలో జరిగిన రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలలో విజయం సాధించి నేషనల్ స్థాయికి పోటీలకు చిప్పగిరి విజయ విటల ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి ధనుష్ ఎంపికైనట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ యూసుఫ్, చంద్రమోహన్, సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. వారు మాట్లాడుతూ చిప్పగిరి నుండి జిల్లా స్థాయికి గత వారంలో జరిగిన రోప్ స్కిప్పింగ్ పోటీలలో పాల్గొని విజయం సాధించి రాష్ట్రస్థాయికి ఐదు మంది ఎంపిక కాగా, ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ఒక విద్యార్థి విజయం సాధించి గుజరాత్ లో జరిగే నేషనల్ రోప్ స్కిప్పింగ్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కర్నూలు జిల్లా మారుమూల చిప్పగిరి మండలం చిప్పగిరి గ్రామంలో నుండి నేషనల్ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమన్నారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని చిన్నతనం నుండి వెలికి తీసి వారిని భావితరాల భవిష్యత్తుకు పలువురికి పరిచయంతో పాటు క్రీడల్లోనూ చదువులోనూ ఉన్నత శిఖరాలు అవలంబించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు. చిప్పగిరి మండలానికి, ఇక్కడ ఉపాధ్యాయులకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు వచ్చే విధంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. చిప్పగిరి నుండి రాష్ట్ర స్థాయికి 5 మంది ఎంపిక కాగా ఐదు మందిలో ఒక నేషనల్ ఎంపికయ్యారన్నారు. దీంతో సోమవారం విజయ విట్టల ఇంగ్లీష్ మీడియం స్కూల్ ముందు రాష్ట్రస్థాయిలో గెలుపొందిన క్రీడా సర్టిఫికెట్లను, ఉపాధ్యాయ బృందంతో కలిసి అందజేసినట్లు తెలియజేశారు. ఉపాధ్యాయ బృందం రాష్ట్రస్థాయికి ఎంపికైన ధనుష్ కు ప్రత్యేక కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కౌతాళం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ల్యాబ్‌లో చోరీ..

**- రూ.60 వేలు విలువ చేసే సామగ్రిని దొంగలించిన దుండగులు**

**- ఘటనా స్థలాన్ని డాగ్ స్క్వాడ్‌తో పరిశీలించిన సీఐ, పోలీసులు**



**కౌతాళం, సెప్టెంబర్01, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ల్యాబ్‌లో గుర్తు తెలియని వ్యక్తులు ఆగస్టు 31వ తేదీన సాయంత్రం చొరబడి రూ.60 వేలు విలువ చేసే సామగ్రిని దొంగలించారని పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం సుధాకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న సీఐ అశోక్‌కుమార్ డాగ్ స్క్వాడ్‌తో సోమవారం పాఠశాల ప్రాంగణం, ల్యాబ్‌ను తనిఖీ చేయించారు. రూ.60 వేలు ల్యాబ్ సామగ్రితో పాటు రూ.30 వేలు విలువ గల వస్తువులను నాశనం చేశారని ఇన్‌చార్జి హెచ్ఎం ఫిర్యాదు చేశారని, ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామన్నారు.


## నేత్రదానంతో వెలుగులు నింపుదాం

**- కంటి వైద్యులు షేక్షావలి**



**కొత్తపల్లె, సెప్టెంబర్ 1, ప్రభాతవార్తః** నేత్రదానంతో ఇతరులకు వెలుగులు నింపుదామని కంటి వైద్యులు షెక్షావలి పిలుపునిచ్చారు. కొత్తపల్లెమండలంలోని గువ్వలకుంట గ్రామంలో సోమవారం నేత్రదానం పక్షోత్సవాల సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో జిల్లా అంధత్వ నివారణ సంఘం నంద్యాల ఆధ్వర్యంలో నంద్యాల వైద్యులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతిఒక్కరు నేత్రదానం చేసి చీకటి జీవితాల్లో వెలుగు నింపాలని అలాగే మరణ అనంతరం ఒకరికి చూపునిచ్చిన వారమవుతామని ప్రతి విద్యార్థి నేత్రదానం చేసేందుకు ముందుకు రావాలని తెలిపారు. నేత్రదానం చేసిన వ్యక్తి కుటుంబ సభ్యులకు తెలియపరచాల్సిన ఉంటుంది. ఎందుకంటే మరణం తరువాత చనిపోయిన వ్యక్తి నుండి ఆరుగంటల సమయంలోపు ఐ బ్యాంకు సిబ్బంది కార్ణియాను సేకరించాల్సి ఉంటుందని అలా సేకరించిన తరువాత ప్రభుత్వ ఐ బా ్యంకులో భద్రపరుస్తారు. కంటిచూపులేని వ ్యక్తి కార్ణియా అవసరం ఉన్నవారు ముందుగానే ప్రభుత్వ ఐ బ్యాంకులో దరఖాస్తుచేసుకోవాల్సి ఉంటుంది వారికి ఉచితంగా కార్ణియాను ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు వుశేనయ్య, ఎంఎల్‌హెచ్‌పి శైలజా, ఆరోగ్యకార్యకర్త సరితా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


## మెడికల్ సీట్ సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి



**నందికొట్కూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్‌లో బైపిసి కోర్సు పూర్తి చేసి నీట్-2025లో 488 మార్కులు సాధించి కడపలోని రిమ్స్‌లో ఉచిత మెడికల్ సీటు సాధించిన సి.జగన్నాథ్‌ను కళాశాల అధ్యాపకులు అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. సోమవారం కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో సి.జగన్నాథ్ తన విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ సంస్థలలో చదివి ఇలా ఉన్న స్థాయికి చేరుకోవడం హార్షణీయమన్నారు. పట్టణంలోని పి.ఎల్లస్వామి,సి.పద్మావతి దంపతులకు ఇద్దరు సంతానం, జగన్నాథ్ ప్రదమ పుత్రుడు కాగా రెండవ కుమారుడు సి.శ్రీకాంత్ డిగ్రీ తృతీయ సంతానం చదువుతున్నాడు, తల్లిదండ్రులు ఇద్దరు కులవృత్తి(రజక) చేస్తూ ఇద్దరు కుమారులను చదివిస్తున్నారు. వారి కష్టానిక తగ్గట్టుగా తమ పిల్లలు చదువుతున్నారని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమలో అధ్యాపకులు సురేష్‌బాబు, ప్రసాద్, రమాదేవి, రాధిక, నరేంద్ర, వ్యాయామ అధ్యాపకులు రియాజుద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇళ్లవద్దనే పెన్షన్ పంపిణీ చేయాలి

**చాగలమర్రి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :**



వృద్దులు, దివ్యాంగులకు ప్రభుత్వం అందించే సామాజిక పెన్షన్లను వారి ఇళ్లవద్దకే వెళ్లి పంపిణీ చేయాలని జిల్లా బిసి సంక్షేమ అధికారా జగ్గయ్య సూచించారు. సోమవారం చాగలమర్రి పట్టణంలోని నారాయణపల్లె రస్తాలో పెన్షన్ల పంపిణీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులతో గౌరవంగా వ్యవహరిస్తూ పెన్షన్లను అందజేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, ఈఓ తారకేశ్వరి, సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సహకార సంఘం చైర్మన్‌గా హరిసర్వోత్తమరెడ్డి




**నందికొట్కూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** బ్రాహ్మణకొట్కూరు ప్రాథమిక సహకార సంఘం చైర్మన్‌గా మద్దూరు హరిసర్వోత్తమరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కె.శ్రీనువాసులు, నాగశేషులునాయుడు అట్టహాసంగా ప్రమాణస్వీకార చేశారు. సోమవారం బ్రాహ్మణకొట్కూరులో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ సీనియర్ నాయకులు మాండ్ర శివానందరెడ్డి, నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు కూటమి ప్రభుత్వంలోనే రైతులకు అన్ని విధాల సంక్షేమ పథకాలు అందుతున్నాయని, నూతనంగా ఎన్నిక అయిన కార్యవర్గం రైతులకు అండగా నివాలని సొసైటి అభివృద్ధికి కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లుయాదవ్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్లు కాతా రమేష్‌రెడ్డి, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, నాయకులు జయరామిరెడ్డి, ఖాజాహుస్సేన్, ఉదయ్‌కిరణ్‌రెడ్డి, లక్ష్మినారాయణ, మాజీ సర్పంచ్ ఖలీలుల్లాబేగ్, లాడెన్, బిజెపి నాయకులు చల్లా దామోదర్‌రెడ్డి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే :**

మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరులో నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, టిడిపి నాయకులు మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకటరెడ్డి గ్రామంలో వృద్దులకు, వికలాంగులకు ఇంటింటికి వెళ్ళి సోమవారం ఉదయం పింఛన్లను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు అర్హులైన వారి పింఛన్లను కూటమి ప్రభుత్వం తొలగిస్తున్నదని వైసిపి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని, ఏ ఒక్క అర్హునికి కూడా పించన్ తొలగించబడదని,ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేయడం జరిగిందని వారు తెలిపారు.

## యన్‌టిఆర్ భరోసాతో వృద్దులు క్షేమంగా జీవిస్తున్నారు



**భీమునిపాడు(కోవెలకుంట్ల), సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** యన్‌టిఆర్ భరోసా పించను ద్వారా అన్ని కుటుంబాల్లో వృద్దులు వత్తిడి లేకుండా క్షేమంగా జీవిస్తున్నారని జిల్లా ఎంప్లాయిమెంటు అదికారి కళ్యాని అన్నారు. సోమవారము నంద్యాల, కోవెలకుంట్ల మండలంల పరిదిలోని బీమునిపాడు గ్రామంలో యన్‌టిఆర్ భరోసి పించనులను అమె పంపినీ చేశారు. అమె మాట్లాడుతూ గతంలో అంటే పించనులు అనే పథకము అమలు కానపుడు వృద్దుల అలనాపాలన చూడాకుండా గాలికి వదిలేవారని నేడు ప్రభుత్వం అందిస్తున్న రూ 4000పించను డబ్బుల వల్ల ప్రతి ఇంట్లో వారిని ఎంతో క్షేమంగా చూస్తున్నారని చెప్పారు. తహశీలుదారు పవన్‌కుమారురెడ్డి, పంచాయితి సెక్రటరీ శారద, రెవెన్యు సిబ్బంది పాల్గొన్నారు.

## మన డబ్బులు మన లెక్క యాప్‌పై అవగాహణ



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** పొదుపు సంఘాల్లో ఉన్న సభ్యుల అనుమానాలును తొగించడానికి ఉన్నతాదికారులు శ్రీకారము చుట్టి యాప్‌పై అవగాహణ కార్యక్రమము నిర్వహించాలని డిపియంఐబిహనుమాన్‌నాయక్, పున్యవతి, బాబురావు, ఎల్లయ్యలు అన్నారు. సోమవారము స్థానిక వెలుగు కార్యాలయంలో ఎపియం చంద్రశేఖరు అద్యక్షతన మన డబ్బులు మన లెక్క అనే కార్యక్రమము నిర్వహించారు. ఇందులో అన్ని మండలాలుఎపియంలు, బాబు, చంద్రశేఖరు, సిసిలు రవికుమారు, కృష్ణగోపాల్, నిర్మల, నరసయ్య, బాగ్యలక్ష్మి,సిబ్బంది పాల్గొన్నారు. నిర్వహాకులు మాట్లాడుతూ చాలా పొదుపు సంఘాలు చాలా మందినిరక్ష్యరాశ్యులు ఉన్నారని చెప్పారు. వారిలో చాలా కాలం నుండి కొన్నిఅనుమానాలు ఉన్నాయని చెప్పారు. వాటిని తొలగించడానికి ప్రభుత్వం మన డబ్బులు మన లెక్క అనే యాప్‌ను ప్రవేషెట్టిందని చెప్పారు. దీనికి ద్వారా ఐడి నెంబరు ఏర్పాటు చేసి అ నెంబరు సహాయంతో మన లైను ఎంత బ్యాలెన్సు ఉందని మన పొదుపు ఎంత ఉందని ఈజీగాతెలుసు కోవడానికి ఈయప్ ఉపయోగపడుతుందని చెప్పారు. దీనితో ప్రతి ఒక్కరు అవగాహణ కలిగి ఉండాలని చెప్పారు.

## మృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయండి



**ఆస్పరి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిగలి గ్రామంలో నీటికుంటలో పడి మృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని సోమవారం కర్నూలులో జరిగిన స్పందనలో కలెక్టర్ రంజిత్ భాషకు చిగిలి ఎంపిటిసి రాధాకృష్ణ వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతు గత నెల 20న చిగలి గ్రామంలో విషాధ సంఘటనలో ఆరు మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. చిన్నారుల తల్లిదండ్రులను పరామర్శించడానికిజిల్లా డి.ఈ.వో.శ్యాముల్‌తో మాట్లాడగా ఒక్కొక్కరికి రూ.5లక్షలు ఆర్థిక సహాయం వచ్చేలా చూస్తామని, ప్రభుత్వానికి నివేదిక పంపుతామని చెప్పడం జరిగిందని కలెక్టర్‌కు వివరించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక పంపుతామని, తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని ఎంపిటిసి తెలిపారు.

## నేడు శ్రీసద్గురు దక్షిణామూర్తి స్వామి 33వ ఆరాధన



**ఆస్పరి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కారుమంచి గ్రామంలో వెలుగొందుతున్న శ్రీసద్గురు దక్షిణామూర్తి స్వాముల 33వ ఆరాధనోత్సవం నేటి నుండి ప్రారంభం కానున్నట్లు దక్షిణామూర్తి సేవా ఆశ్రమం అభివృద్ధి కమిటీ తెలిపారు. 2వ తేదీ ఉదయం 8గంటలకు ప్రభాత సేవా, 9గంటలకుగంగపూజ, 9.30నుండి 11.30 వరకు శ్రీ సద్గురు దక్షిణామూర్తిసమాధికి పంచామృతాభిషేకం, 11.30 నుండి శ్రీగాయత్రి మాత మహాయజ్ఞం, ప్రత్యేక పూజలు, సాయంత్రం 5 గంటలకు శ్రీదక్షిణామూర్తి స్వాముల వారి రథోత్సవం నిర్వహిస్తారని కమిటీ వారు తెలిపారు. భజన పోటీలు శ్రీదక్షిణామూర్తి 33వ ఆరాధన సందర్భంగా గ్రామంలో భజన పోటీలు నిర్వహిస్తారు. పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమానం రూ.15,116, రెండవ బహుమతి రూ.12,116,, మూడవ బహుమతిరూ.9,116, నాలుగవ బహుమతి రూ.7,116, 5వ బహుమతి రూ.6,116, ఆరవ బహుమతి రూ.4,116, ఏడవ బహుమతి రూ.4,116, 8వ బహుమతి రూ.3,116, 9వ బహుమతిరూ.1616, 10 బహుమతి రూ.1016ల నగదును అందజేయడం జరగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## పట్టుదలతో శ్రమిస్తే విజయం సొంతం



**తుగ్గలి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** పట్టుదలతో ప్రయత్నిస్తే విజయం మన సొంతం అవుతుందని మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు తెలిపారు. తుగ్గలిలోని సాధన ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లోని విద్యార్థులు అండర్-12 విభాగంలో బంగి ఐశ్వర్య, అండర్-14 విభాగంలో గుండ్లకొండ అరవింద్‌లు జాతీయస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు వచ్చే నెలలో ముంబాయిలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల కరస్పాండెంట్ దండు బాస్కర్ తెలిపారు. సోమవారం ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ఎంఈవో చేతుల మీదుగా సర్టిఫికెట్లు, సీల్డ్ అందజేసి వారిని అభింధింస్తూ లక్ష్మాన్ని నిర్ధేశించుకొని దృఢసంకల్పంతో ముందుకు సాగేవారు ఏ రంగంలోనైన సాధిస్తారన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి..

**- కళాశాల విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన సదస్సు..**

**కోసిగి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :**



నేటి సమాజంలో మహమ్మారిగా తయ్యారైన ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీప్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మాలిక్ పిలుపునిచ్చారు. ప్రపంచ యువత దినోత్సవం సందర్భంగా కోసిగిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థలు, ఆర్డీప్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు ఒక్కరోజు అవగాహన సదస్సును నిర్వహించారు..ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మిదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోసిగి వైద్యాధికారి రాజా కిరీటి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.. అనంతరం ఆర్డీప్ ప్రాజెక్టు మేనేజర్ మాలిక్ మాట్లాడుతూ హెచ్ఐవి అంటే ఎయిడ్స్ వ్యాధి ఎలాసంక్రమిస్తుందో తెలుసుకోవాలన్నారు. ఇది ఎలా వ్యాపిస్తుందో తెలుసుకుని మసలుకోవాలన్నారు..ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల సమాజంలో చిన్నచూప ఉందనే అపోహను వదలాలని, ఎలా సమాజంలో జీవించాలో నేర్చుకోవాలనా న్నరు..అలాగే ఈ వ్యాధి సోకిన వారి పట్ల జాలీ కరుణ కలిగి ఉండాలని ఇంకా వీటి చికిత్స గురించి ఏపిసాక్స్ టోల్ ఫ్రీ నెంబరు 1097కు కాల్ చేయాలన్నారు.. ముఖ్యంగా మాదకద్రవ్యాల వాడకుండ ప్రతి విద్యార్థి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆర్డీప్ సంస్థ సిబ్బంది రంగన్న, ఎర్రిస్వామి,ఉగేంద్రదేవి, భవాని, సిహెచ్ఓ ఈశ్వరమ్మ, ఆరోగ్య సిబ్బంది హేమారెడ్డి, మల్లికార్జున పాల్గొన్నారు.

## మహిళలు వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందాలి



**వెల్దుర్తి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** మహిళలు వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందాలని తెదేపా నాయకులు అన్నారు.అరుణోదయ మండల మహిళసమాఖ్య ఆధ్వర్యంలో మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని పాత గ్రంథాలయం ఆవరణలో సోమవారం నూతనంగా ఏర్పాటుచేసిన ఎగ్‌కారు ప్రారంభానికి ముఖ్య అతిథులుగా మండల తెదేపా కన్వీనర్ టి.ఇ.బలరాంగౌడ్, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి హాజరై వెలుగు ఏపిఎం అనురాధ, మంజూరైన రుణంతో ఎగ్‌కారు పెట్టుకున్న అనిల్ కుటుంబసభ్యులతో కలిసి పూజాకార్యక్రమాలతో రిబ బ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళల పక్షపాతి అన్నారు. మహిళలు పొదుపులక్ష్మీ సంఘాల ద్వార ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఎగ్‌కార్టుకు రూ.50వేలు మంజూరు చేయబడిం దన్నారు. మండల తెదేపా కన్వీనర్ టి.ఇ.బలరాంగౌడ్, సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్ గౌడ్, వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మనరమాకాంత్‌రెడ్డి వెలుగు ఏపిఎం అనురాధ, బిజెపి మండల అధ్యక్షురాలు శాంతి, వెలుగు సిసిలు ఫాతిమా, శివన్న, విఓఏలు, పొదుపుమహిళలు, హనుమాన్‌ట్రస్ట్ నిర్వాహకులు రామాంజనేయులు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్‌కు పర్మినెంట్ ఏఈ లేక ప్రజల ఇబ్బందులు

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు సుమారు 12 నెలల నుండి పర్మనెంట్ ఏఈ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం విధితమే. కరెంటు అవసరముండి సబ్‌స్టేషన్‌కు వెళ్లితే అక్కడ ఏఈ లేక ఇంచార్జ్‌గా అవుకు ఏఈని ఇక్కడ నియమించడం వల్ల ప్రజలు అవుకుకు వెళ్లాల్సిన పరిస్థితి. లేదంటే కోవెలకుంట్లకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయని ప్రజల కష్టాలు దృష్టిలో పెట్టుకొని కొలిమిగుండ్ల సబ్‌స్టేషన్‌కు పర్మినెంట్ ఏఈని నియమించాలని పలువురు కోరుతున్నారు. విదు ్యత్ పైఅధికారులు గుర్తించి కొలిమిగుండ్లకు పర్మినెంట్ ఏఈగా నియమించితే ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉంటారని తెలిపారు.

## గ్రామసచివాలయాలను సందర్శించిన ఎంపిడిఓ



**రుద్రవరం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఎంపిడిఓ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం పెన్షన్ల పంపిణీ కొనసాగింది. ఇందులో భాగంగా ఎంపిడిఓ మండలంలోని కోటకొండ, యల్లావత్తుల, చిన్నకంబలూరు గ్రామసచివాలయాల్లో పర్యటించి పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ రుద్రవరం మండలంనకు మొత్తం 6,170 పెన్షన్లుకు గాను ఇప్పటివరకు 5,529 పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి అయినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పాములేటి పాల్గొన్నారు.

## రైతులకు ఉన్న అప్పులన్ని రద్దు చేయాలి

**పత్తికొండ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేసి ఒక దపా రైతులకు ఉన్న అప్పులన్ని తక్షణమే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. సోమవారం రైతుల కోర్కెల దినోత్సవం పురస్కారించుకుని పట్టణంలో కొండగేరి వీధిలో రైతు సంఘం పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతు దేశానికి అన్నవస్త్రాలు అంధించే రైతులు ఆత్మహత్యలు నివారించాలంటే స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేసి ఒక దఫా రైతుల అప్పులన్ని రద్దు చేయాలని కోరారు. పాలక ప్రభుత్వాలు బడా పారిశ్రామికవేత్తలకు అప్పులు వేల కోట్ల రూపాయలు రద్దు చేస్తున్నారని ఆరోపించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లు కూడా లేదని స్పష్టం చేశారు. 60 ఏళ్ళు నిండిన ప్రతి రైతుకు నెలకు రూ.10 వేలు పించన్ సౌకర్యం కల్పించాలని కోరారు. నాయకులు బి.సురేంద్రకుమార్, ఎన్.రామాంజనేయులు, జె.ఖాసిమ్, సుంకన్న, రైతులు పాల్గొన్నారు.

## ఉల్లికి గిట్టుబాటు ధర కల్పించేంత వరకు పోరాటం సాగిస్తాం



**కోడుమూరు,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ఆరుగాలం కష్టించి పండించిన ఉల్లి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నిరసిస్తూ సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర ఉల్లి పంటను రోడ్డుపై పారబోసి నిరసన వ్యక్తం చేశారు. సిపిఐ నాయకులు బి.రాజు,శేషుకుమార్లు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉల్లిపైనే ఆశలు పెట్టుకొని సాగు చేసుకుంటున్న రైతులకు పాలక ప్రభుత్వాలు గిట్టుబాటు ధరలను కల్పించలేక పోతున్నారని తీవ్ర స్థాయిలో కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ పంటలకు మార్కెట్‌లో అమ్మేందుకు పోతే మార్కెట్ యార్డులల్లో రైతుగిట్టుబాటు ధరలు లేక భారీ ఎత్తున నష్ట పోతున్నారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చే 1200 రూ.లతో రైతుల కష్టాలు గట్టెక్కవన్నారు. క్వింటాల్‌కు మూడు వేల రూపాయలు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించక పోతే పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. సి.పి.ఐ నాయకులు క్రిష్ణ, ఎం.రాముడు, గొల్లరాజు, ఉచ్చీరప్ప, జయ రాముడు, నర్సి,బంటుపల్లి రంగడు,నక్క మద్దిలేటి, మాలదాసు, వర్కూరు సనకన్న, రామచంద్ర, నరస్పగారి నారాయణ,కూన్నూరు చంద్ర,వెంకటగిరి రామాంజినేయులు, హమాలి సంఘం నాయకులు విశ్వనాథ్, బజారి, వెంకటేష్, రమేష్, సుంకన్న, వెంకటస్వామి, మద్ది పాల్గొన్నారు.

## రైతాంగాన్ని విస్మరించిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు



**గోనెగండ్ల, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని ఎమ్మిగనూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ఖాసీంవలి,ఎన్‌ఎస్‌యూఐ (నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా) జిల్లా అధ్యక్షుడు వీరేష్‌యాదవ్ అన్నారు. సోమవారం గోనెగండ్ల మండల పరిధిలోని ఉల్లి రైతు పోలాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు. రైతులతో మాట్లాడుతూ వారి కష్టలను అడిగి తెలుసుకున్నారు. అందులో బాగంగా గోనెగండ్లకు చెందిన కోడి రంగస్వామి ఉల్లి పొలంలో సందర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం ఉల్లి క్వింటంకు రూ.1200 ఇవ్వడం దారుణం అన్నారు. ఉల్లి రైతులకు మద్దతు గా క్వింటం రూ.3000ఇవ్వాలని డిమాండ్ చేశారు.డీఏపీ బస్తాకొనడానికి వెలితే రూ.1800 నుంచి రూ.2000 వరకు ఉంటుందని వారు తెలిపారు.అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఒక ఎకరంకు రూ.30వేలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గోనెగండ్ల కాంగ్రెస్ నాయకులు ముల్లా ఖాసీంవలి,వోబీసీ నాయకులు శేషా ద్రి ,యువజన కాంగ్రెస్ నాయకులు షాకీర్, భాస్కర్ పాల్గొన్నారు.

## నేడు ఆలూరులో వైఎస్ఆర్‌వర్ధంతి వేడుకలు

**ఆలూరు రూరల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** ఆలూరు ఎంఎల్‌ఏ బుసినేవిరుపాక్షి ఆదేశాలమేరకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి వర్దంతి సందర్భంగా మంగళవారం ఉదయం 10గంటలకు వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తారు. వైకాపా జెడ్‌పిటిసి, ఎంపిపి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు, జిల్లాకార్యవర్గసభ్యులు, తాలుకాకార్యవర్గసభ్యులు, మండల కార్యవర్గసభ్యులు, వైస్‌ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కోకన్వీనర్, వైకాపా నాయకులు, కార్యకర్దలు, బుసినే విరుపాక్షి అభిమానులు పాల్గొనాని వైకాపా నేతలు కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పెన్షన్ దారులు కురువచిన్నరంగమ్మ

**ఆలూరు రూరల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :**



రాష్ట్రప్రభుత్వ నిర్ణయంతో కొత్తగా పెన్షన్ రావడంతో మొలగలపల్లె గ్రామానికి చందిన కురువచిన్నరంగమ్మతో పాటు వృద్దులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పెన్షన్ పెంపు వల్ల వయసుమీదపడ్డ తమ లాంటి వారు అనారోగ్యసమస్యల నుంచి బయటపడటానికి ఇబ్బందులు పడేవారన్నారు. కొత్తపెన్షన్‌రావడంతో మందుల ఖర్చులు, గృహావసరాలకు ఈ డబ్బులు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పెన్షన్‌దారులు రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. వృద్దుల సంక్షేమాన్ని గుర్తించి పెన్షన్ పెంపు సాధ్యమయ్యేలా చేసిన ఆయన నిర్ణయం అభినందనీయమని వారు అన్నారు.

## ఫ్రీ బస్సు వల్ల నష్టపోతున్న ఆటో కార్మికులను ఆదుకోవాలి

**వెలుగోడు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న 12 లక్షల మంది ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియూ)వెలుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో స్తానిక రెవెన్యూ కార్యాలయం ధర్నా నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి నాగమోహన్ ధ్యక్షతన జరిగిన ధర్నాలో వి.ఏ.యేసురత్నం, అవాజ్ జిల్లా నాయకులు మహమ్మద్‌రఫీ మాట్లాడుతు ఆటోల ద్వారా ఉపాధి పొందుతున్న లక్షలాధి మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఫ్రీ బస్సుల వల్ల వీధిన పడుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సంధర్భంగా వామాన మిత్రా పథకం డబ్బులు పెంచి ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకుంటామని వాగ్దానం చేసింది. సంవత్సరం కావస్తున్న ఆటో కార్మికుల సంక్షేమం గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన జీవో నెంబరు 21 వల్ల విపరీతమైన పైన్లు వేయడం వలన ఇప్పటికే ఆటో కార్మికులు చితికిపోయి ఉన్నారు. కావున కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తు తహసిల్దార్ శ్రీనువాసులుకు వినతి పత్రం అందజేశారు. ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సుబ్రమణ్యం, వలి, శాలిఫైల్వాన్, మెకానిక్ రాజు, కృష్ణ, సిఐటియు నాయకులు వెంకటయ్య, కిషోర్, భాష, రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం

**- 12వ వార్డులో పర్యటించిన తెదేపా నాయకులు..**



**వెల్దుర్తి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని మండల తెదేపా కన్వీనర్ టి.ఇ.బలరాం గౌడ్, వెల్దుర్తి సొసైటీ అధ ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 12వ వార్డులో సోమవారం వారు పర్యటించారు. కాలనీ అంతా తిరుగుతూ కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తమకు సిసిరోడ్లు, డ్రైనేజీ ఏర్పాటుచేయాలని వారు కోరగా తెదేపా నాయకులు స్పందించారు.పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబుకు ఇదివరకే కాలనీవాసుల సమస్యలను తెలిపామని ఆయన సహాకారంతో త్వరలోనే సిసిరోడ్లు వేయిసా ్తమని,డ్రైనేజీ ఏర్పాటుచేస్తామని ప్రజలకు వారు హామీ ఇచ్చారు.

## అర్హులైన ప్రతి దివ్యాంగులకు ఫింఛన్లు అందిస్తాం



**గూడూరు,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి దివ్యాంగులకు ఫింఛన్లు అందిస్తామని గూడూరు మండల టీడీపీ కన్వీనర్ సురేష్ అన్నారు. సోమవారం మండలంలోని గుడిపాడు గ్రామంలో కూటమి ప్రభుత్వం అందించే ఫింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రంలో ఫింఛన్లు దారులకు ఫింఛన్ల సొమ్మును రెట్టింపు చేసింది ఒక్క చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. గత ప్రభుత్వం ఇటు ప్రజా సంక్షేమాన్ని,రైతుల సంక్షేమాలను అదోగతి పాలు చేసిందన్నారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలతో సూపర్ హిట్ అని అనిపించుకున్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలను ఓర్వలేక వైసీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకులు మాటలు వినే స్థితిలో ప్రజలు లేరన్న విషయాన్ని గుర్తించాలని సలహాఇచ్చారు. నీటి సంఘం అధ్యక్షులు మహేశ్వరరెడ్డి,ఎర్రమల్ల, టీడీపీ నాయకులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యతతో సిసి రోడ్డు పనులు చేపట్టాలి

**-మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్**



**వెల్దుర్తి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్ ్టణంలోని రాణితోటలో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టాలని తెదేపా సీనియర్ నాయకులు,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు.ఎరుకల వీధి చివరలో రోడ్డు పనులకు సంబంధించి టిప్పర్ నుంచి అన్‌లోడ్ అవు తున్న కంకరను ఆయన సోమవారం దగ్గరుండి పరిశీలించారు. జ్ఞానేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు.ఇదే కాలనీలో గతంలో వేసిన సిసి రోడ్డు అధ్వాన్నంగా తయారైందని, మురికికాల్వలు లేని కారణంగా రోడ్డుపై మురికినీరు ప్రవహించడం తెలుసుకొని తాను రాణితోటలో పర్యటించానన్నారు.ఆ సమయంలో తాను ప్రజల సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నామన్నారు. వారి వినతి మేరకు పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహాకారంతో రాణితోటలో మురికినీటి కాల్వలు, సిసి రోడ్డు పనులు చేపడుతున్నామన్నారు. తెదేపా నాయకులు వీరభద్రుడు, మల్లికార్జున, రంగస్వామి, హరి, బాష పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణి విజయవంతం



**ఆత్మకూరు,సెప్టెంబర్01,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వికలాంగులకు, వితంతువులకు, వృద్దులకు పెన్షన్లు పంపిణి కార్యక్రమం ఒకరోజులోనే విజయవంతంగా కొనసాగించడం జరుగు తుందని 8వ వార్డు కౌన్సిలర్ మిట్టకందాల మహ్బూతుల్లా అన్నారు. సోమవారం పట్టణంలోని ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులతో ఇంటింటికి తిరగి పెన్షన్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మిట్టకందాల మహ్బూతుల్లా మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలలో ఇది ఎంతో కీలకమైందని గుర్తు చేశారు. వికలాంగులకు రూ.6వేలు, వితంతువులకు, వృద్దులకు రూ.4వేలు కిడ్నీ బాధితులకు రూ.15వేలు పక్షవాతంతో శాశ్వితంగా మంచానికే పరిమితమైన వ్యక్తులకు రూ.18వేలు కూటమి ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. రాష్ట్రంలో ఒక రోజులోనే 90శాతం పెన్షన్లు పూర్తి చేసి కూటమి ప్రభుత్వం నిలంచిందన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఏడాది పాలనలోనే పల్లెలు, పట్టణాలను నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు, డ్రైనేజి చేపట్టి కొత్త హంగులతో గ్రామాలను నిలిపారని వివరించారు. ప్రజా శ్రేయోస్సు కోసం పాటుపడుతూ నిరంతరం ప్రజల వద్దకే కూటమి పరిపాలన అంటూ ముందుకు వెళ్తున్న రైతన్నలకు రెండు కారుల పంటలకు సాగునీరు అందించేందుకు సిద్దాపురం చెరువు లిఫ్టు ఇరిగేషన్ పనులు పూర్తి చేసి మండలాని సశ్యశ్యామలం చేయడం జరిగిందన్నారు. ప్రజలకు నేను ఉన్నానంటూ మనో ధైర ్యం నింపి ప్రజా శ్రేయోస్సు కోసం పాటుపడుతూ నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం, ప్రభుత్వం అమలు చేసే సూపర్‌సిక్స్ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందించడం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డితోనే సాధ్యమవుతుందని వివరించారు. సచివాలయ ఆడ్మిన్ శ్రీనివాసులు, వెల్ఫేర్ ఆశోక్‌కుమార్, మహిళ కానిస్టేబుల్ భారతి, ఏఎన్ఎం నాగరాణి, కన్వీనర్ కార్పెంటర్ మున్నా, కోఆప్షన్ మెంబర్ షాకీర్‌హుసేన్, అధ్యక్షులు మున్న, వార్డు ప్రజలు, పాల్గొన్నారు.

## ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన షాబుద్దిన్



**ఆత్మకూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ఆత్మకూరు వ్యవసాయ పరపతి సంఘం సింగిల్ విండో చైర్మన్‌గా ఆత్మకూరు షాబుది ్దన్ సోమవారం భాద్యతలు స్వీకరించారు. ముందుగా తన చాంబర్‌లో జన్మనిచ్చిన తల్లిని, చదువు చెప్పిన గురువుల ఆశీస్సులతో బాధ్యతలు స్వీకరించారు. అభిమానులు, టిడిపి నాయకులు, రైతులు పెద్దఎత్తున్న హాజరై పూలమాలలు, శాలువలతో సింగిల్ విండో చైర్మన్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి నియోజకవర్గంలో పెద్దపీఠ వేశారని గుర్తు చేశారు. మొట్టమొదటి సారిగా సింగిల్ విండో చైర్మన్‌గా నాపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన బుడ్డా రాజశేఖరరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులకు సకాలంలో సబ్సీడి రుణాలు, ఎరువులు అందించి ప్రభుత్వం అమలు చేసే సబ్సీడి రుణాలపై రైతులకు అవగాహన కల్పించే విదంగా ముందుంటానని వివరించారు. ఆత్మకూరు పట్టణంలో మైనార్టీల అభివృద్ధికి అన్ని విదాల కృషి చేస్తున్న ఎంఎల్ఏకు మరోసారి ప్రత్యేకాభినందనలు తెలియజేశారు. ఖాతాదారులను అధికంగా పెంచి సొసైటిని మరింత అభివృద్ధి బాటలో నడిపించే విదంగా తమ వంతు సహాయ సహకరాలు అందిస్తానని సింగిల్ విండో చైర్మన్ విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రీశైలం నియోజకవర్గం యువ నాయకులు యుగంధర్‌రెడ్డి, శ్రీశైలం ట్రాస్టు బోర్డు మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఆత్మకూరు మేజర్ గ్రామ సర్పంచ్ కంచర్ల గోవిందరెడ్డి, పట్టణ అధ్యక్షులు జెట్టి వేణుగోపాల్, వెంకటాపురం టిడిపి యువ నాయకులు మహనంది రాజేంద్రారెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం బిసి నాయకులు ఇరుగదిండ్ల మురళి, ఇందిరేశ్వరం గ్రామం టిడిపి నాయకులు వెంకట్రావు, ఆత్మకూరు ప్రభుత్వ పాఠశాల విద్యాకమిటి చైర్మన్ శివకుమార్, మిట్టకందాల మహ్బూతుల్లా, రేడియం నూర్, షాకీర్‌హుసేన్, మాజీ వార్డు కౌన్సిలర్ నబిరసూల్, కౌన్సిలర్ యూనుస్, ముత్తు, మైనార్టీ నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిచే ప్రశంసా పత్రాన్ని అందుకున్న దిగువ కాలువ ఇ.ఇ

**కోడుమూరు,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :**

ఇటు తుంగభద్ర దిగువ కాలువ,అటు హంద్రీ నీవా సుజలస్రవంతి ప్రాజెక్టులకు పాండురంగయ్య నిర్వహణా బాధ్యతలను స్వీకరిస్తున్నారు. రెండు ప్రాజెక్ట్ులకు పారదర్శకంగా పనిచేస్తూ సాగు నీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అవసరమయ్యే చర్యలు తీసుకుంటూ ఆయనకు ఆయనే సాటిగా పనిచేస్తూ వస్తున్నారు. అంతే గాక ఆయన పని విధానంతో సకాలంలో హంద్రీనీవా ద్వారా కుప్పం నియోజకవర్గంకు సాగు నీరందించడంలో ఇరిగేషన్ ఉన్నతాధికారి పాండురంగయ్య ఎంతో కీలక పోషించారు. ఈ మేరకు ఆ అధికారి సేవలను గుర్తించి ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుచే ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకోవడం గర్వించతగ్గ విషయమనే చెప్పాలి. ఈ మేరకు దిగువ కాలువ ఇ.ఇ పాండురంగయ్యను కోడుమూరు దిగువ కాలువ నీటి పారుదల సంఘం అధ్యక్షులు మహేశ్వరరెడ్డి,ధర్మారెడ్డి,మధుసూదన్‌నాయుడులతో పాటు రిటైర్డు అధికారి ఎ.రమేష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు పాండురంగయ్యకు పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# ఉల్లి పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోతే.. ఆత్మహత్యలే శరణ్యం..!

**: ఉల్లి రైతులను ఆదుకోవాలని ఉరి తాళ్లలతో నిరసన..**




**ఎమ్మిగనూరు ,సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :** జిల్లాలో ఉల్లి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర క్వింటానికి రూ. 3000 రూపాయలు కల్పించి, ఉల్లి రైతులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో మండల కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీగా చేపట్టి అనంతరం సర్కిల్ నందు ఉల్లి రైతులు ఉరితాలను గొంతులోకి వేసుకుని నిరసన కార్యక్రమం చేపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి. రామచంద్రయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కర్నూల్ జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో ముందస్తు వర్షాలతో 16,557 హెక్టార్లలో ఉల్లి పంటను సాగు చేయడం జరిగిందని, పంట చేతికొచ్చేసరికి కనీసం మద్దతు ధర లేకపోవడం దుర్మార్గమని ఆయన తెలిపారు. ఉల్లి పంటను కర్నూల్ మార్కెట్ కు తీసుకురాగా కొనుగోలు చేసేందుకు వచ్చిన వ్యాపారులు ఉల్లిని చూసి క్వింటాలకు రూ. 200 కూడా కొనక పోవడంతో రైతులు మార్కెట్లోనే పంటను వదిలి వెళ్లి పోవాల్సి న దుస్థితి నెలకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొంతమంది రైతులు గిట్టుబాటు ధర లేక ఉల్లి పంటను పొలంలోనే పశువులకు మేతగా వదిలేయడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వ మాత్రం ఉల్లి రైతులను ఆదుకుంటామని నమ్మబలికి క్వింటానికి రూ. 1200 మద్దతు ప్రకటించడం చాలా విడ్డూరంగా ఉందని, ఉల్లి పంట ఎకరాకు లక్ష నుండి లక్ష రూ. 30 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతు మద్దతు ధర రూ. 1200 ఏమి సరిపోతుందని, తక్షణమే ప్రభుత్వం క్వింటానికి రూ. 3000 మద్దతు ధరను ప్రకటించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే కూటమి ప్రభుత్వం రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతాంగాన్ని ఆదుకోవాలని లేనిపక్షంలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని వారు తెలిపారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కెసి జబ్బార్, మాలిక్,శాంతప్ప,రాజీవ్, దాదావలి, బజారి, మద్దిలేటి,శ్రీరాములు, గిడ్డయ్య, కారన్న, ఇస్మాయిల్,తిమ్మా గురుడు, ఆంజనేయ,షరీఫ్, విజయేంద్ర, హనుమంతు రాజు, నాగేంద్ర, ఇస్మాయిల్, కాజా,మల్లికార్జున గౌడ్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న.. మూడు దశాబ్దాల దూరదృష్టి

**: ఎమ్మెల్సీ బీటీ.నాయుడు**



**ఆదోని సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** నేటితో కచ్చితంగా 30 సంవత్సరాల క్రితం (1995 సెప్టెంబర్ 1న) తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు నాయుడు సేవలు, సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్సీ బీటీ.నాయుడు గారు పత్రికా సమావేశం నిర్వహించి మాట్లాడారు.. "చంద్రబాబు నాయుడు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఈ మూడు దశాబ్దాల కాలం, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక మైలురాయి. ప్రజల వద్దకు పాలన తీసుకెళ్లిన నాయకుడిగా, సంస్కరణలకు నాంది పలికిన దూరదృష్టి గల నేతగా ఆయన ఎల్లప్పుడూ గుర్తింపు పొందారు. ఆయన ప్రవేశపెట్టిన అనేక పథకాలు, కార్యక్రమాలు సమాజంలోని ప్రతి వర్గాన్నీ తాకాయి. జన్మభూమి, క్లీన్ అండ్ గ్రీన్, దీపం, ఆదరణ, డ్వాక్రా వంటి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాయి. మహిళలకు, బిసిలకు రిజర్వేషన్లు, మైనారిటీలకు ప్రత్యేక పథకాలు, ఎస్సీల కోసం పున్నయ్య కమిషన్ సిఫార్సుల అమలు, దళితుల వర్గీకరణ వంటి నిర్ణయాలు సామాజిక న్యాయానికి పునాది వేశాయి. రాష్ట్ర ఆర్థిక, పారిశ్రామిక, సాంకేతిక అభివృద్ధికి ఆయన చేసిన కృషి అమూల్యం. విద్యుత్ రంగ సంస్కరణలు, ప్రైవేట్ రంగంలో తొలి విమానాశ్రయం, టెలికాం రంగంలో కీలక సూచనలు, నేషనల్ హైవేలు, గ్రామీణ రహదారుల విస్తరణ – ఇవన్నీ ఆయన విజనరీ లీడర్‌షిప్ కు నిదర్శనం. హైటెక్ సిటీ నిర్మాణం, విజన్ 2020, నాలెడ్జ్ ఎకానమీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ మ్యాప్ పై నిలిపారు. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీలు, పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజీల స్థాపన, లక్షలాది మంది ఉపాధ్యాయుల నియామకం వంటి నిర్ణయాలు విద్య, వైద్య రంగాలను విస్తృతంగా అభివృద్ధి చేశాయి. రైతుల కోసం తొలిసారి డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ, సాగునీటి ప్రాజెక్టులు, యాంత్రీకరణ, సబ్సిడీలతో అన్నదాతకు అండగా నిలిచారు. నదుల అనుసంధానం, పేదరిక నిర్మూలన కార్యక్రమాలు, అన్నా క్యాంటీన్లు, స్వచ్ఛభారత్, డిజిటల్ కరెన్సీ కమిటీ, రియల్ టైం గవర్నెన్స్, అమరావతి నిర్మాణం వంటి నిర్ణయాలు ఆయన ఆధునిక ఆలోచనలను ప్రతిబింబిస్తాయి. ఈ 30 సంవత్సరాల ప్రయాణం, అభివృద్ధి – సంక్షేమం – పారదర్శక పాలనల సమన్వయంతో నడిచిందని ఎమ్మెల్సీ బీటీ.నాయుడు అన్నారు. "చంద్రబాబు చూపించిన దారిలోనే ఆధునిక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. ఆయన సేవలు చరిత్రలో శాశ్వతంగా నిలుస్తాయి" అని అన్నారు..

# అర్హులైన వారందరికీ పింఛన్లు

**– మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**



**మంత్రాలయం, సెప్టెంబర్01, ప్రభాతవార్త;** అర్హులైన పింఛన్‌దారులందరికీ సకాలంలో పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, బీజేపీ ఇన్‌చార్జి ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మంత్రాలయం మండల టీడీపీ అధ్యక్షుడి గ్రామం సింగరాజుపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతినెలా 1వ తేదీనే పింఛన్‌దారులకు పింఛన్లు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం మండల టీడీపీ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, ఆర్.లక్ష్మయ్య, చావిడి వెంకటేష్, హనుమన్న, బీజేపీ నాయకులు శ్రీకృష్ణ, ఈరన్న, నాగేష్, మాలపల్లి లక్ష్మన్న, చంద్ర, నరసింహులు, వగరూరు గోపాల్, వీరారెడ్డి, సుంకేశ్వరి రంగప్ప, లక్ష్మన్న, కురువ రామలింగప్ప, సింగరాజుపల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధే ప్రధానధ్యేయం



**–ఎమ్మెల్యే బుడ్డా**

**మహానంది, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** గిరిజనుల అభివృద్ధే ప్రధాన ధ్యేయమని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మహానంది సమీపంలోని చెంచులక్ష్మీగూడెం సందర్శించారు. ఈగూడెంలోని వృద్ధులకు, వికలాంగులకు ఎన్టీఆర్ సామాజికి భద్రత పెన్షన్లు అందజేశారు. అనంతరం గూడెంలో కలియతిరిగి వారి సమస్యలను ఆరాతీశారు. వారు సాగుచేసుకుంటున్న వ్యవసాయ భూముల గురించి, నివాస స్థలాల గురించి నేరుగా గిరిజనులతో మాట్లాడారు. తాగునీటి సమస్యలపై ఆరాతీవారు. ఈసందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ అటవీశాఖ అధికారుల నుండి అడుగడుగున సమస్యలున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.ఈకార్యక్రమంలో కెసికెనాల్ ప్రాజెక్టు బన్నూరు రామలింగారెడ్డి, తహశీల్దార్ రమాదేవి, ఎంపీడిఓ మహబూబ్ దౌలా, ఏవో నాగేశ్వర్‌రెడ్డి, విద్యుత్‌శాఖ ఏఈ ప్రభాకర్‌రెడ్డి మండల టిడిపి అధ్యక్షులు కంచర్ల శివశంకర్ చౌదరి, నరాల మౌలీశ్వర్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఉల్లి మధు, సొసైటి చైర్మన్లు నూలు వెంకట రంగయ్య, మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జునరావు, తెలుగు యువత అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీనారాయణయాదవ్, గోపవరం ఖాన్, కైలాస్, శ్రీను, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉల్లి కి గిట్టుబాటు ధర ప్రకటించాలి

**: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం**




**కర్నూలు సెప్టెంబర్ 1 ప్రభాతవార్తా ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి మేరకు ఈరోజు కర్నూలు కలెక్టర్ ఆఫీస్ ముందు ఉల్లి రైతులను ఆదుకోవాలని ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం మరియు భారత కమ్యూనిస్టు పార్టీ కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి హాజరై ఈ విధంగా అన్నారు. గత రెండు రోజులుగా కర్నూలు మార్కెట్ యార్డులో ఉల్లికి గిట్టుబాటు ధర లేక ఉల్లి రైతులు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఉల్లిగడ్డ బాగా ఉందని బాగా పండిందని మార్కెట్ యాడ్ కుతీసుకొని వస్తే కొనుగోలుదారులు సిండికేట్ అయి ఉల్లి రైతులను మోసం చేసే పరిస్థితి ఏర్పడిందిని పులి రైతుల నుంచి వ్యాపారస్తులు కింటం 300రూ నుండి 600రూ ఇలా యాలం పెట్టి కుంటున్నారు అవే ఉల్లిగడ్డలు బయట 20 రూపాయల నుంచి 25 రూపాయలు కిలో అమ్ముతున్నారు ఈ విషయంలోకూటమి ప్రభుత్వం మరియు అధికారులు కూడా ఏమి పట్టించుకోవడం లేదు కావున ఉల్లి రైతులను ఆదుకోవాలని మరియు ఉల్లి పంట కింటాకు 3000 రూపాయల ప్రకారం చెల్లించి రైతులను కాపాడాలని రైతు సమస్యలు నెరవేర్చాలనిడిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి గారు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డిహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల మహేష్ పార్టీ నగర కార్యవర్గ సభ్యులు అన్వర్ కుమార్ దొడ్డిపాడు భాష పెద్దటేకూరు పుల్లన్న కోటమ్మ శివరాముడు మొదలగువారు పాల్గొన్నారు

# ఉల్లి రైతును ఆదుకున్న ప్రభుత్వం

**: 1525 క్వింటాళ్ల ఉల్లిని క్వింటాల్ కు రూ.1200 లతో కొనుగోలు**

**: రైతులు నష్టపోకుండా కొనుగోళ్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త :** ఉల్లి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని, సోమవారం నాడు కర్నూలు మార్కెట్ యార్డు కు వచ్చిన 1525 క్వింటాళ్ల ఉల్లిని రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ రూ. 1200 లతో కొనుగోలు చేసిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సోమవారం కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పర్యటించి, ఉల్లి కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, అగ్రికల్చర్ అండ్ మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లి రైతులు ఎట్టి పరిస్థితుల్లో నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్ ద్వారా క్వింటాల్ ఉల్లి పంటను రూ.1200/ లకు కొనుగోలు చేస్తున్నామన్నారు. మార్కెట్ యార్డ్ కు వచ్చిన ఉల్లి పంటను క్వింటాల్ రూ.1200/ లకు కొనుగోలు చేయాలని కలెక్టర్ మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు.. సోమవారం 1607 క్వింటాళ్ల ఉల్లి ని రైతులు కర్నూలు మార్కెట్ యార్డ్ కు తీసుకురాగా, ఇందులో 1525 క్వింటాళ్ల ఉల్లిని రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ రూ. 1200 లతో కొనుగోలు చేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు..1607 క్వింటాళ్లలో 554 క్వింటాళ్లను ట్రేడర్లు తక్కువ ధరకు అనగా ఆరు రూపాయలు, ఏడు రూపాయలు, ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేయగా, రైతులు నష్టపోకూడదనే ఉద్దేశ్యం తో ఆ 554 క్వింటాళ్లను కూడా ప్రభుత్వము క్వింటాల్కు రూ. 1200 ల చొప్పున కొనుగోలు చేసిందని కలెక్టర్ తెలిపారు.. 1607 క్వింటాళ్లలో 82 క్వింటాళ్ల ను ట్రేడర్లు రూ. 1329 లతో కొనుగోలు చేశారని, మిగిలిన 1525 క్వింటాళ్లను మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసిందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఉల్లి రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, తమను కష్టకాలంలో ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

# టీడీపీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం



**– ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎంపీ**

**దేవనకొండ, సెప్టెంబర్01, ప్రభాతవార్త;** తెలుగుదేశం ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. సోమవారం దేవనకొండలో ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీలో ఆయన పాల్గొని పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరి పింఛన్ కూడా తొలగించలేదని, వైసీపీ ప్రబుత్వం అనవసరంగా రాద్ధాంతం చేస్తుందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,400 పోస్టులకు గానూ కర్నూలు జిల్లాలో 2700 టీచర్ల పోస్టులను కేటాయించడం జరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో 6 వేల టీచర్ల పోస్టుల భర్తీ చేస్తామని చెప్పినప్పటికీ ఒక టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదన్నారు. తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ తల్లికి వందనం పథకం కింద రూ.8,900 కోట్లను అందించడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎరువుల కొరత లేకుండా 26 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం అని సీఎం చంద్రబాబునాయుడు కేంద్రం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వారం రోజుల్లో ఎరువుల కొరత లేకుండా ఉంటుందన్నారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న హెచ్‌ఎన్‌ఎస్ కాలువలను పూర్తి చేసేందుకు రూ.210 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. వర్గ విబేధాలకు తావు లేకుండా అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. అలాగే ఆలూరు నియోజక వర్గంలోని సమస్యలన్నింటినీ పది రోజుల్లోనే పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, నాయకులు ఆకుల వీరేష్, బడిగింజల రంగన్న, మల కన్న, కప్పట్రాళ్ల మల్లికార్జున, సర్పంచులు భాస్కర్, శేషిరెడ్డి, ఎంపీటీసీ తిమ్మప్ప, రామారావునాయుడు, రాజశేఖర్‌గౌడ్, మల్లయ్య, మల్లికార్జునగౌడ్, శాంతికుమార్, మల్లెపల్లె రంగడు, బండ్లయ్య, రాజాసాహెబ్, చిట్యాల రామంజి, తెర్నెకల్ వెంకప్ప తదితరులు పాల్గొన్నారు.

# సంతానోత్పత్తి కేంద్రాలను ఆకస్మిక తనఖీలు చేసిన జిల్లా వైద్యాధికారి

**నంద్యాల హాస్పటల్,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని సంతానోత్పత్తి కేంద్రాలను జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.ఆర్.వెంకటరమణ సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సంతానోత్పత్తి కేంద్రాలు అన్ని ప్రభుత్వ నిభంధనలు పాటించి సక్రమంగా వైద్య సేవలు అంధించాలని,లేని పక్షంలో ఆయా సెంటర్లపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాంగా నెరవాటి మల్టీస్పోషాలిటీ ఆసుపత్రి, మాతృత్వ ఐవిఎస్, ఐకాన్ ఐవిఎఫ్‌కేంద్రాలను తనిఖీ చేశారు. కేంద్రాలకు సంభందించిన పత్రాలను, రిజిస్ట్రేషన్ రికార్డులను పరిశీలించి ఇప్పటి వరకు ఎంత మందికి సంతానోత్పత్తి చికిత్స చేశారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేద వారికి కూడ రుసుము తగ్గించి చికిత్సలు అంధించాలని సూచించారు. అలాగే ఐవిఎఫ్ కేంద్రాలపై ఎవరైనా భాధితులు ఫిర్యాదు చేస్తే వారిపై కలెక్టర్ ఆదేశాల మేరకు క్రమశిక్షణా చర్యలు ఉంటాయన్నారు. సంతానం కోసం వచ్చే దంపతులను ఎట్టి పరిస్థితుల్లోను వేధించకుండా వారిని ధరలతో భయభ్రాంతులకు గురి చేయకుండా చూడలన్నారు. ఐవిఎఫ్ మరియు సరోగసీ విధానాలపై ముందస్తూ అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేయడమైందని ప్రభుత్వ నిభంధనలకు ఎవరైన వ్యతిరేకంగా ఐవిఎఫ్ మరియు సరోగసీ విధానాలు చేసినట్లు అయితే చట్టరిత్యా చర్యలు ఉంటాయన్నారు. స్కానింగ్ గది బయట, లోపల మరియు రిసెప్షన్ సెంటర్ వద్ద ఐఈసీ బోర్డులు ప్రదర్శించాలని , లింగనిర్ధారణ పరీక్షలు చేయరాదని, ఫారం ఎఫ్ రిజిష్టర్‌ను పరిశీలించి ప్రతి ఫారం ఎఫ్‌ను ఆన్‌లైన్లో సబ్మిట్ చేయాలని ఫారం ఎఫ్ పై గర్భిణీలు స్కాన్ చేసి డాక్టర్ యొక్క సంతకాలు కూడా తప్పని సరిగా ఉండాలని తెలిపారు. ధరల పట్టికను రిసప్షన్ కౌంటర్ వద్ద తప్పని సరిగా ప్రజలకు అర్ధమయ్యే విధంగా తెలుగు మరియు ఇంగ్లీష్ లో ప్రదర్శించాలని ఆదేశాలు జారీ చేశారు. నిర్ధేశించిన సమయం కంటే రెండు నెలలు ముందుగా రెన్యూవల్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కేంద్రాల నిర్వాహాకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.భరత్‌కుమార్, ఇన్‌చార్జ్ డిఈఎం కె.రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

# ఆర్‌ఓ వాటర్ ప్లాంటును ప్రారంభించిన ఎంపి బైరెడ్డి శబరి

**పగిడ్యాల, సెప్టంబరు 1,ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా విభాగము నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో బీసీ కాలనీలో నంద్యాల


ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి రూ.500000లు ఎంపి నిధులతో నిర్మించిన ఆర్‌ఓ వాటర్ ప్లాంటును సోమవారం ప్రారంభించారు. ఆర్‌ఓ వాటర్ ప్లాంటు ప్రారంభించడానికి గ్రామములోకి విచ్చేసిన ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరికి గ్రామ శివారు నుండి ఆర్‌ఓ వాటర్ ప్లాంటు వరకు మహిళలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వినిపత్రాలను స్వీకరించారు. శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగులకు జిఓ 98ప్రకారం ఇంటికి ఒక ఉద్యోగం ప్రకారం చదువుకున్న నిరుద్యోగులకు రెండవ జాభితాలోఉన్న వారికి అవకాశం కల్పించాలనీ, ప్రాతకోటలో నిర్మించిన ఆర్‌ఓ వాటర్ ప్లాంటు లాగా



గ్రామీణ రక్షిత నీటిసరఫరా పథం కింద బీరవోలు గ్రామంలో ఆర్‌ఓ వాటర్‌ప్లాంటును నిర్మించాలనీ మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న, బీసి సంఘం నియోజకవర్గం నాయకులు కర్ణం జయరాఘవనాయుడు ఆధ్వర్యంలో గ్రామస్తులు వినితిపత్రం సమర్పించారు. వృద్దులకు వితంతువులకు పెన్షన్లు ఎంపి డాక్టర్ బైరెడ్డి చేతుల మీదుగా ఎంపిడిఓ సుమిత్రమ్మ, తహశీల్దార్ యం.శివరాముడు పంపిణీ చేయించారు. అనంతరం తూర్పు ప్రాతకోటలోని సీనియర్ నాయకులు పలుచాని రాజశేఖరెడ్డి అనారోగ్యానికి గురిఅయ్యాడనీ తెలియడంతో వారి ఇంటకి వెళ్లి ఆరోగ్యవిషయాలను అడిగితెలుసుకున్నారు. డాక్టర్ బైరెడ్డి శబరి రక్తం శాతం తక్కువగా వుందనీ ఆరోగ్యం బాగా చూసుకోవాలనీ సూచించారు. ఎస్సీకాలనీ నుండి సుంకులమ్మ గుడివరకు సిసి రోడ్డు వేయించాలనీ ఎంపికి తూర్పు ప్రాతకోట స్థానికులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నగేష్, తహశీల్దార్ యం.శివరాముడు, ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ, ఆర్‌డబ్ల్యూ ఎస్ డిఈ ఇగ్బాల్, ఎఈ శివకుమార్ టిడిపి నాయకులు మాజీ జడ్పిటిసి నాగేశ్వరావు, బిచ్చన్న, పల్లె రఘురామిరెడ్డి సర్పంచ్ పిట్టల శేషమ్మ, డాక్టర్ పిట్టల నాగశేషలు, అల్లిఉశేన్, దశరథరామిరెడ్డి, రాముడు, అజీజ్, పుల్లయ్య , మైనార్టీ నాయకులు డాక్టర్ కరీం, వెంకట్రామిరెడ్డి, టిడిపి అభిమానలు, బైరెడ్డి శబరి అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**నందికొట్కూరు,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.ఆర్.సునీత ఓ ప్రకటనలో తెలిపారు. బోటనీ -1, కామర్స్-1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎసి,బీసి అభ్యర్థులకు పీజిలో 55శాతం, మార్కులు, ఎస్టీ,ఎస్సీ అభ్యర్థులకు 50శాతం మార్కులు ఉండాలన్నారు. నెట్, సెట్, పిహెచ్.డి ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని, అర్హత గల అభ్యర్థులు సెప్టెంబర్ 8వ తేదీన మీ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు



హాజరు కావాలని ప్రిన్సిపల్ తెలిపారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 10న జాబ్‌మేళా**

ఈ నెల 10న స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 10వ తేదీన జాబ్ మేళా నిర్వహించబడుతుందని నిర్వహణాధికారి వి..శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. జాబ్ మేళాకు సంభంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళాలలో 10 ప్రముఖ ప్రైవేట్ కంపెనీలకు సంభంధించిన వారు పాల్గొంటారని అధికారి తెలిపారు. 10వ తరగతి,ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బి.టెక్, పీజి పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని, కావున జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు

# విలేజ్ సర్వేయర్‌పై క్రమశిక్షణ చర్యలుకు సిఫారసు

**: ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

**ఆదోని సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు మండలం పార్లపల్లి గ్రామంలో విలేజ్ సర్వేయర్‌గా పనిచేసి, ప్రస్తుతం ఓర్వకలు మండలం ఉయ్యాలవాడ గ్రామానికి బదిలీ అయిన వి. శ్రీనివాసులపై క్రమశిక్షణ చర్యలకు సిఫారసు చేసినట్లు సోమవారం ఒక ప్రకటనలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... పార్లపల్లి గ్రామంలో విధులు నిర్వహించిన సమయంలో, రైతుల నుండి తమ పొలాలకు సర్వే చేయించుకునే సందర్భాల్లో పలుమార్లు డబ్బులు డిమాండ్ చేసి రైతుల దగ్గర నుండి డబ్బు తీసుకొని, విధులలో అవకతవకలు చేసాడని ఫిర్యాదులు అందాయని చెప్పారు. రైతుల కంప్లైంట్ మేరకు సంబంధిత అధికారులతో ప్రాథమిక విచారణ జరపగా ఆరోపణలు నిజమని తేలినందున, సంబంధిత ఉన్నత అధికారులకు క్రమ శిక్షణ చర్యలకు సిఫారసు పంపినట్లు సబ్ కలెక్టర్ వెల్లడించారు. అలాగే ఆయన రైతులకు విజ్ఞప్తి చేస్తూ – భూ సమస్యల పరిష్కారానికి ఎలాంటి అధికారికీ డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని, ప్రభుత్వం ఈ సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తోందని స్పష్టం చేశారు.

# మహిళల కోసం ఎన్నో పథకాలు అమలు చేసింది టిడిపి ప్రభుత్వమే

**– ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**




**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** మహిళల కోసం ఎన్నో పథకాలు తెచ్చి అమలు చేసిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ పేర్కొన్నారు. సోమవారం స్త్రీ శక్తి కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆర్టీసి బస్టాండ్ నుండి మార్కెట్‌యార్డు వరకు ర్యాలీ నిర్వహించి మహిళలందరికి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం మహిలందరికి తల్లికి వందనం ఉచిత బస్సు సంవత్సరానికి మూడు గ్యాస్ సీలిండర్లు ఇలా ఇచ్చిన హామిలన్ని నేరవేరుస్తున్నారన్నారు. గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వంలో మహిళలు చాల ఇబ్బందులు పడ్డారని పెరిగిన దరలతో ఇబ్బందులు పడ్డారన్నారు. మన ప్రభుత్వం అలా కాదని ప్రతిఒక్కరు అభివృద్ధి చెందేలా సిఎం చంద్రబాబు నాయుడు చుసుకుంటారన్నారు. ఆళ్లగడ్డలో డ్వాక్ర మహిళలు మన ప్రభుత్వం వచ్చాక ఎంతో ఉపాధి పొందుతున్నారన్నారు. సిఎంగా చంద్రబాబు నాయుడు 30 సంవత్సరాలు నాలుగు సార్లు అయిన సందర్భంగా ఆళ్లగడ్డ ప్రజల కోసం నేడు ఒక టోల్‌ఫ్రీ నంబర్ లాంచ్ చేయడం జరుగుతుందని ఏ సమస్య వచ్చిని 9993339350 ఈనంబర్‌కు కాల్ చేస్తే ప్రతిఒక్కరికి పరిష్కారం దొరుకుతుందన్నారు. ఈనంబర్ ఈనెల 4 నుండి అమలులోకి వస్తుందని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# విదేయతకు పట్టం..

**– మార్కెట్ యార్డు చైర్మన్‌గా చింతలగేని నర్సా రెడ్డి ఖరారు..**

**కోసిగి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త**



టిడిపి పార్టీలోనే కొనసాగుతూనే పార్టీ ఆదేశాలకు విదేయతను చూపిన కోసిగికి చెందిన చింతలగేని నర్సా రెడ్డికి మార్కెట్‌యార్డు చైర్మన్‌గా నామినేటెడ్‌పదవి ఖరారైంది..మంత్రాలయం నియోజక వర్గంలోని కోసిగిలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డుకు చైర్మెన్‌గా ఈయన నియమకం జరిగింది..తెలుగుదేశం పార్టీలో చురుకుగా పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్న చింతలగేని నర్సరెడ్డిని మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇంచార్జీరాఘవేంద్రరెడ్డి అదిష్టానం దృష్టికి తీసుకెళ్లి నర్సరెడ్డి పేరును ప్రతిపాదించగా మార్కెట్‌యార్డు చైర్మన్‌గా నియమించడం జరిగినట్లు తెలిసింది.. కాగామంగళవారం నేడు కోసిగిలోని మార్కెట్‌యార్డులో అట్టహాసంగా ప్రమాణాస్వీకారం చేయనున్నట్లు. ఈ మేరకు రాజకీయ నాయకులు భారీ ఎత్తున హాజరవుతున్నట్లు తెలుస్తోంది..

# వైసీపీ నాయకుని మాతృమూర్తి మృతికి సంతాపం

**: మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**

**బనగానపల్లె, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం నందరం గ్రామానికి చెందిన వైఎస్సార్ పార్టీ నాయకుడు ఆర్ వెంకటేశ్వర్‌రెడ్డి మాతృమూర్తి పి ఆర్ వెంకటసుబ్బమ్మ(97) వృద్ధాప్య రీత్యా మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోమవారం గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వెంట అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, వైసీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, ఎస్‌విఆర్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ శనివారపు వెంకటరామిరెడ్డి, నందవరం తులశీశ్వర్‌రెడ్డి, పాతపాడు వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

